ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 02, జూన్ 2023 16 పేజీలు





2లో...

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం, జూన్ 1 – ప్రభాతవార్త: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం అయినట్లు కలెక్టర్ అనుదీప్ తలిపారు. గురువారం రాత్రి ఐడీవోసీ కార్యాలయంలో జరుగుతున్న ఏర్పాట్లను

# దశాబ్ది ఉత్సవాలకు.. సర్వం సిద్ధం



2 లో..

విద్యుత్ దీపాల కాంతులలో కార్యాలయాలు

జాతీయ పతాకావిష్కరణ తో ఉత్సవాలు ప్రారంభం

కొత్తగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నేడు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 21 రోజుల పాటు అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించనున్నారు. గత 10 రోజులుగా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు ఇదే పనిలో నిమగ్నమయ్యారు. ఒక వైపు మంత్రులు, ప్రజాప్రతినిధులు, మరో వైపు అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ తెలంగాణ ప్రగతిని చాటి చెప్పేలా సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో దశాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఎప్పటికప్పుడు ఉత్సవాల నిర్వహణ చర్యలను సమీక్షిస్తున్నారు.

# నెత్తురోడిన.. రహదారులు



3లో..

ఐదుగురు మృతి, ఒకరికి గాయాలు

కొణిజర్ల వద్ద ముగ్గురు, పెనుబల్లిలో ఇద్దరు మృతి

ఖమ్మం జిల్లాలో గురువారం రోడ్లు నెత్తురోడాయి. రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో మొత్తం ఐదుగురు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కొణిజర్ల మండల కేంద్రం సమీపంలోని పెట్రోల్ బంకు ఎదురుగా గురువారం ఉదయం కారును లారీ ఢీకొట్టడంతో వైరా మండల పరిధిలోని విప్పలమడక గ్రామానికి చెందిన పారుపల్లి రాజేష్ అతని భార్య సుజాతతో పాటు కుమారుడు అశ్విన్ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనలో ఒకరు గాయపడ్డారు.

మరొపక్క పెనుబల్లి మండల పరిధిలోని విఎం బంజర శివారులో సప్తపది ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం అర్ధరాత్రి రెండు లారీలు పరస్పరం ఢీకొట్టుకోవడంతో ఇద్దరు డ్రైవర్లు మృతిచెందారు. మృతులు బీహార్‌కు చెందిన ధర్మేందర్ కుమార్ యాదవ్(50), మహారాష్ట్రకు చెందిన సంతోష్(45)గా గుర్తించారు.



2లో..

## ఇండ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

## విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

2లో..

-విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర గురుకుల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్ రోస్




# దశాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గాల స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు అధికారులతో సమావేశాలు నిర్వహించి నిర్వహణ ఏర్పాట్లను సమీక్ష చేశారు. నేడు ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణతో దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. హైద్రాబాద్‌లో బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రభుత్వ, గ్రామపంచాయితీ, కలెక్టర్ కార్యాలయాలు, మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు విద్యుత్ దీపాల కాంతులతో వెలుగులు విరాజిల్లుతున్నాయి. రాత్రి వేళల్లో చూస్తే కళ్లు మిరుమిట్లు గొల్పుతున్నాయి. ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు విద్యుత్ దీపాలతో కార్యాలయాలను అలంకరించారు. జాతీయ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అంతే కాకుండా గ్రామాల అభివృద్ధికి సంబంధించి నాడు నేడు పేరుతో గ్రామాల ప్రధాన కూడళ్లలో గ్రామపంచాయితీ కార్యాలయాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి పనులు పేర్కొ ంటూ నాడు నేడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామపంచాయితీల సర్పంచ్‌లు, కార్యదర్శులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపారు. రైతు వేదికలను ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. జూన్ 4న సురక్షా దినోత్సవం నిర్వహించనున్నందున ఇప్పటి నుండే పోలీస్ శాఖ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పోలీస్ శాఖ సాధించిన విజయాలు, ప్రవేశపెట్టి అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలకు తెలియపర్చనున్నారు. ఈ నెల 5వ తేదీన నిర్వహించే విద్యుత్ దినోత్సవం సందర్భంగా నాడు నేడు పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ రాక ముందు ఆ తరువాత విద్యుత్ సరఫరా ఎలా ఉంది తదితర విషయాలను నాడు నేడు ఫ్లెక్సీలో పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో సాధించిన విజయాలను బుక్‌లెట్ తయారు చేసి విద్యుత్ దినోత్సవం రోజున ప్రజలకు పంపిణీ చేయనున్నా రు. అదే విధంగా తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే పేరుతో పల్లె ప్రగతి ఫ్లెక్సీలను కూడా తయారు చేసి గ్రామ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని గ్రామాలన్నీ ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా ప్రకటించబడిన ఒకే రాష్ట్రం తెలంగాణ అని నూతన పంచాయితీరాజ్ చట్టం అమలు, తండాలను ప్రత్యేక గ్రామపంచాయితీలుగా ఏర్పాటు, నూతన గ్రామపంచాయితీల పక్కా భవనాల నిర్మాణానికి నిధులు విడుదల, ప్రతి గ్రామపంచాయితీకి కార్యదర్శి నియామకం, ప్రతి పంచాయితీ ట్రాక్టర్, ట్యాంకర్, ట్రాలీ ఏర్పాటు చేయడం నర్సరీ, పల్లె ప్రకృతి వనం, ఎవెన్యూ ప్లాంటేషన్, వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, హరితహారం కార్యక్రమం అమలు తదితర అంశాలతో కూడిన పల్లె ప్రగతి ఫ్లెక్సీలను గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ఈ మేరకు అన్ని గ్రామాలకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు. నాడు - నేడు అభివృద్ధి నివేదికను ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు తెలియజేయ ను న్నారు. ఏది ఏమైనప్పటికీ ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు.

# విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి



**భద్రాచలం ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల కళాశాల, పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, పాఠశాలలు ప్రారంభమవుతున్నందున విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గురుకుల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్ రోస్ సంబంధిత ఆర్సిఓలకు, ప్రిన్సిపాల్‌లకు హైదరాబాద్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా ఆయన జిల్లాల వారీగా సమీక్షిస్తూ, గురుకుల పాఠశాల, కళాశాలలు ప్రారంభమవుతున్నందున పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వాతావరణం మార్పు వలన పిల్లలు అస్వస్థతకు గరి కావచ్చని అందుకు ప్రతి పాఠశాలలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, పాఠశాలలకు, కళాశాలలకు సరఫరా చేసే ఆహార వస్తువులకు సంబంధించిన టెండర్స్ ప్రక్రియ పూర్తి కావాలని, సెలవుల ముందు పాఠశాలల్లోని స్టోర్‌లో నిలువ ఉంచిన ఆహార వస్తువులను ఏవి వాడకూడదని, డేట్ అయిపోయిన ఆహార సామాగ్రి ఏమైనా ఉంటే పూర్తిగా బయటపడేయాలని, ముఖ్యంగా విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కరెంట్ టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ అవసరమైన కాస్మోటిక్ పంపిణీ చేయాలని, గిరిజన దశాబ్ది ఉత్సవాలలో పిల్లలతోపాటు తల్లిదండ్రులు కూడా పాల్గొనేలా సంబంధిత ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారికి కూడా భోజనం వసతి కల్పించాలని, సౌకర్యం విషయంలో ఎటువంటి పొరపాట్లు దొర్లకూడదని అన్నారు. ప్రతి పాఠశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంటర్మీడియట్, 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల యొక్క ఫోటోలతోపాటు వారు సాధించిన ర్యాంకులతో ఫ్లెక్సీలు తయారు చేయించి పాఠశాలల ముందు ప్రదర్శించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలతోపాటు తమరు సూచనల మేరకు కళాశాలలో, పాఠవాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు సమకూరుస్తామని, ముఖ్యంగా పిల్లల యొక్క తల్లిదండ్రులకు ఈ ఉత్సవాలలో పాల్గొనేలా చేస్తామని, ఇంచార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్ రాజ్, గురుకుల సొసైటీ కార్యదర్శికి తెలిపారు.

# రామాలయంలో గాలిగోపురం ప్రతిష్ట

## -హాజరైన ఎంపీ రవిచంద్ర దంపతులు



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం ఎన్ఎస్పీ కాలనీలోని సీతారామాంజనేయ ఆలయ మహారాజ గాలిగోపురం ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి హజరైయ్యారు. వేదపండితులు వీరికి పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. గాలిగోపురంతోపాటు ప్రతిష్ఠాపన జరిగిన లక్ష్మీదేవి, అండాలు, గోదాదేవి, జయవిజయ అమ్మవార్లకు, శ్రీసీతారామచంద్ర, ఆంజనేయ స్వాములకు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వారికి ఆశీర్వచనాలు పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. రవిచంద్ర విజయలక్ష్మి దపంతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. గాలిగోపురం ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు రామనామస్మరణతో మారుమోగ్రాయి. సుమారు మూడు గంటల పాటు కొనసాగిన ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రద్ధాసక్తులతో పూజలు చేశారు. రాజగోపురం ప్రతిష్ఠ అనంతరం ఆలయ మెట్ల మార్గం నుంచి అతిధులు, భక్తుఉ రాజ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, శీలశెట్టి వీరభద్రం, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శ్రీరామ భక్త మండలి చైర్మన్ మోత్కూరు మురళీధర్‌రావు, ఆలయ పూజారి వెంకటరమణాచార్యులు, నగర ప్రముఖులు పారా నాగేశ్వరరావు, ఆకుల గాంధీ, శెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన పరిశీలించారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు పట్టణంలోని ప్రగతి మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం అమరవీరులకు నివాళులర్పించే కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం 9 గంటలకు ఐడీవోసీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో పాల్గొంటారని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఉద్దేశించి సందేశం ఉంటుందని, అనంతరం సాంస్కృ తిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# ఇండ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**ఖమ్మం, జూన్ 1, ప్రభాతవార్త:**




జిల్లాలో భూ సేకరణ చేసి ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి అర్హులైన నిరుపేదలకు (75) గజాల నఇవాసయోగ్యమైన ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీకి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసీ స్ఫూర్తి వీడియో కాన్ఫిరెన్స్ హాలు నుండి తహసీల్దార్‌లు, రెవెన్యూ డివిజనల్ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారి జాబితాను రూపొందించి లబ్దిదారులకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జాబితా రూపొందించే క్రమంలో పారదర్శకత పాటించాలని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 9న అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో పట్టాల పంపిణీ సజావుగా జరిగే విధగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫిరెన్స్‌లో అధనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్‌రావు, భూ సేకరణ విభాగం పర్యవేక్షకులు రంజిత్ కుమార్, కల్లూరు రెవెన్యూ అధికారి సూర్యనారాయణ, ఆయా మండలాల నుండి తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

# అర్చరిలో వెండి పథకం(సిఎంకప్) సాధించిన ఆర్‌డిఎఫ్ విద్యార్థి

**పర్వతగిరి, జూన్ 1, ప్రభాతవార్త**

కల్లెడ, మే నెల 28 నుంచి 31 వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగినటువంటి ముఖ్యమంత్రి సీఎంకప్ అర్చరీ టోర్నమెంట్‌లో ఆర్‌డిఎఫ్ ఆర్చరీ అకాడమికు చెకందిన ముగ్గురు ఆర్చరి క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో బి.గంగరాజు బాలుర విభాగంలో వెండి పతకంతో పాటు రూ.15వేల రూపాయల నగదు బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.జనార్ధన్, కోచ్ చందులాల్, జయదాస్, ఏవో యాకాంబ్రం, వైస్ ప్రిన్సిపాల్ రాజు, శ్రీలత, శ్రీరామ్‌మూర్తి, బిక్షపతి, మధుకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అభినందనలు తెలిపారు.

# జూన్ 3న తెలంగాణ రైతాంగ దినోత్సవం జరుపుకోవాలి

**పర్వతగిరి, జూన్ 1, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగ ంగా జూన్ 3న తెలం గాణ రైతాంగ దినోత్సవాన్ని జరు పుకోవాలని ఉన్న ది.అందులో భాగంగా రైతు వేదికలను మామిడి తోరణాలతో,విద్యుత్ దీపాలతో,రంగవల్లులతో అలంకరించి పండగ వాతావరణంలో రైతులకు సమావేశం నిర్వహించాలి.అనంతరం భోజనాలు ఏర్పాటు చేయబడును.ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి డిసిఓ సంజీవరెడ్డి పర్వతగిరి మండలంలోని ఆరు రైతు వేదికలను సందర్శించి ఏవోకి, ఏఈఓలకు పలు సూచనలు ఇవ్వడం అయినది.ఈ కార్యక్రమంలో డిసిఓ పాక శ్రీనివాస్, ఎంపిడివో చక్రాల సంతోష్ కుమార్, ఏపివో సుశీల్ కుమార్, ఏఈఓలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా రెండు లారీలు ఢీ...ఇద్దరు డ్రైవర్లు మృతి

*పెనుబల్లి, జూన్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వియం. బంజర్ శివారులో సప్తపది ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం అర్ధరాత్రి ఖమ్మం నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న లారీ మరియు సత్తుపల్లి నుండి





ఖమ్మం వైపు వెళుతున్న లారీ రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో డ్రైవర్ స్థానంలో ఇద్దరు డ్రైవర్లు క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. వియం. బంజర్ పోలీస్‌లు సుమారు మూడు గంటలపాటు శ్రమించి, ఇరుక్కుపోయిన లారీ డ్రైవర్లను బయటకు తీసి పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. డ్రైవర్లు అప్పటికే మృతిచెందారు. బీహార్‌కు చెందిన ధర్మేందర్ కుమార్ యాదవ్ (50), మహారాష్ట్రకు చెందిన సంతోష్ (45)లుగా మృతులుగా గుర్తించారు. రెండు లారీలు నడి రోడ్డుపై ఢీకొనటంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. పోలీస్‌ల చొరవతో ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. వియం. బంజర్ ఎస్సై సూరజ్



కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విప్పలమడకలో విషాదఛాయలు

### ముగిసిన ముగ్గురి అంత్యక్రియలు

### కన్నీరుపరమైన గ్రామ ప్రజలు

*వైరా,జూన్01,ప్రభాతవార్త:*

వైరా మండలం విప్పలమడక గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన పారుపల్లి రాజేష్, పారుపల్లి సుజాత, పారుపల్లి అశ్విత్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. హైదరాబాద్ నుంచి స్వగ్రామమైన విప్పలమడక వస్తున్న పారుపల్లి రాజేష్, పారుపల్లి సుజాత దంపతులు వారి ఇద్దరు కుమారులు దివిజిత్ శ్రీరామ్, అశ్విత్‌తో కలిసి స్వగ్రామం వస్తుండగా కొణిజర్ల పెట్రోల్ బంకు వదనద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రాజేష్, సుజాత దంపతులు కుమారుడు అశ్విత్ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన మరో కుమారుడు దివిజిత్ శ్రీరామ్ హాస్పిటల్‌లో మృత్యువుతో పోరాడుతున్నాడు. గురువారం



ముగ్గురు మృతదేహాలకు విప్పలమడకలో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామం మొత్తం కన్నీటిపరమైపోయారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించడం మరో కుమారుడు మృత్యువుతో పోరాడటం ఆ ఊరి ప్రజలను మనోవేదనకు గురిచేస్తూ కంటతడి పెట్టే విధంగా చేసింది. ప్రతిఒక్కరూ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న దివిజిత్ శ్రీరామ్ క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ప్రతి ఇంట దేవుడిని ప్రార్థిస్తున్నారు.

# దశాబ్ది ఉత్సవాలను సమిష్టిగా నిర్వహించి విజయవంతం చేయాలి

### - జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య

*నేరేడుచర్లటౌన్ జూన్ 1 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 2నుండి 22వ తేది వరకు నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమన్వయంగా విజయవంతం చేయాలని జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య కోరారు. గురువారం స్థానిక మహిళ సమాఖ్య భవనంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపైనిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఈనెల 22వ తేదివరకు చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని వర్గాల వారిని భాగ సా ్వములు చేస్తూ ఆవిర్భావదినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ఈ సమావేశంలో తహసిల్దార్ వి.సరిత,ఎంపిడివో శంకరయ్య, ఎన్ఎస్‌పి డిఈ అమరేందర్‌రెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో విజయకుమారి, పలు గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటిలు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన బట్టువానికుంట డంపింగ్‌యార్డు

### - గ్రామం మొత్తం పొగమయం

*నేరేడుచర్లటౌన్ జూన్ 1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 8వ వార్డు బటు ్టవానికుంటలోని డ ంపింగ్‌యార్డు గురువారం అగ్ని ప్రమాదంలోదగ్ధమై ఈ ప్రాంతమంతా పొగమయంతో నిండి ఉండటంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. బట్టువానికుంటకుసమీపంలోని బండ మీద డంపింగ్‌యార్డులో చెత్త పోయడం ద్వారా డంపింగ్‌యార్డుకు నిప్పంటుకొని పరిసర ప్రాంతం మొత్తం పొగతో కమ్మి ్మ వేయడం వలన గ్రామస్థులు భయభ్రాంతులకు గురవ ుతున్నారు. 8వ వార్డు కౌన్సిలర్‌కొదమగుండ్ల సరిత దగ్ధమవుతున్న డంపింగ్ యార్డును పరిశీలించి అనంతరం మాట్లాడుతూ బండమీద డంపింగ్ చెత్త పోయవద్దని నియమ నిబంధనలు ఉన్నప ్పటికీ గ్రామానికి 50 మీటర్ల



దూరంలో డంపింగ్‌యార్డు ఉండటంవలన యార్డుకు నిప ్పంటుకొని దాని నుండి వచ్చే ్చ దుర్వాసన పొగ వలన ప్రజలు భయభ్రాంతులకు గురవు తున్నారని అధికారులు పరిశీలించి డంపింగ్‌యార్డు తొలగించాలని ఆమె కోరారు.

## నేరాలు-దారుణాలు

# యువకుడు ఆత్మహత్య

*ముదిగొండ, జూన్ 1, ప్రభాతవార్త :*





మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన రేగళ్ళ విజయ్ అనే యువకుడు గత 3రోజులుగా కనిపించకపోవడంతో తల్లిదండ్రులు కొడుకు స్నేహితులను, బంధువులను కొడుకు ఆచూకీ కోసం వివరాలు అడగగా ఎటువంటి సమాచారం. అందకపోవడంతో మృతుడు తండ్రి ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా మేడిపల్లి ఒక తోటలో గురువారం ఉదయం ఉరి వేసుకొని ఉన్న ఒక శవాన్ని అటుగా వెలుతున్న స్థానికులు చూసి విజయ్‌గా గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు స్థానికులు సమాచారం. ఇవ్వటంతో ఘటనా స్థలానికి కుటుంబ సభ్యులు, ముదిగొండ ఎస్సై నరేష్ తమ సిబ్బందితో చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు విజయ్ నేలకొండపల్లి మండల రిపోర్టర్ కావడంతో ముదిగొండ. నేలకొండపల్లి రిపోర్టర్లు మృతుడికి సంతాపం తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి ఉత్తమ్



*నేరేడుచర్లటౌన్ జూన్ 1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో కమలానగర్‌లో కా ంగ్రెస్‌పార్టీ నాయకులు లీలామానుష్‌రెడ్డి తండ్రి సంకలమద్ది వెంకటరెడ్డి ఇటీవల మృతిచెందగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. నేడు జరిగిన పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని సంకలమద్ది వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, కౌన్సిల ర్లు బచ్చులకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రణపంగ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగనాథ్, రవీందర్‌రెడ్డి, కృష్ణయ్య, తోట శ్రీను, నూకల వెంకటరెడ్డి, సురేష్‌రెడ్డి, పాండునాయక్, మచ్చ శ్రీను,సైదానాయక్, నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, తాళ్ల సీతారాంరెడ్డి, వెంకటరెడ్డి, సుఖేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


**మైరాడా ప్రాజెక్ట్**

టెండర్ నెం. MYBCM 1/2023-24 భద్రాచలం. తేది : 03-06-23

**మైరాడా ప్రాజెక్ట్ భద్రాచలం ప్రకటించిన టెండర్**

**టెండర్ ప్రకటన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామముల పరిధిలో మేము చేయుచున్న SMCP ప్రోగ్రాం నందు గల ఎర్త్ వర్క్స్(మట్టి కట్టలు, చెరువు పూడికతీతల, ఫారం ఫాండ్స్, చెరువులు మరమ్మత్తులు కొత్తవి నిర్మాణం వగైరా) పనులు మిషనరీతో మరియు స్టోన్ వర్క్ చేయుటకు అనుభవం, మిషనరీ గల కాంట్రాక్టర్‌ల నుండి సీల్డ్ టెండర్ కోరడమైనది. ఇతర వివరాలకు మైరాడా ప్రాజెక్ట్ ఆఫీస్ భద్రాచలం నందు సంప్రదించగలరు. సెల్ : 9493979105.

టెండర్ ప్రారంభ తేది : 04-06-2023
టెండర్ ముగింపు తేది : 09-06-23 మ॥12.30గం॥లకు
సీల్డ్ టెండర్లు తెరచు తేది : 12-06-23 ఉ॥11.30గం॥లకు

గమనిక : షరతులు వర్తిస్తాయి మరియు సీల్డ్ రిజిష్టర్ పోస్టు ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.

సం/- ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్

మైరాడా ప్రాజెక్ట్ భద్రాచలం రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూం ప్రక్కన, చర్ల రోడ్, భద్రాచలం-507111.




# చిన్ననల్లబెల్లి గ్రామంలో కుక్కల స్వైరవిహారం

**-గేదె దూడను కరిచి పీక్కుతున్న వైనం**
**-గతంలో కూడా మూడు మేకలను గేదె దూడలను కరిచి చంపాయంటూ రైతు గగ్గోలు**
**-వీధి కుక్కలను అదుపు చేయాలంటూ వేడుకోలు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్ననల్లిబెల్లి గ్రామంలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామశివారులోని బొక్క వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు అనే రైతులకు సంబంధించిన గేదె దూడను గురువారం తెల్లవారుజామున కరిచి చంపాయి. దీంతో బాధిత రైతులు గగ్గోలు పెడుతున్నారు. చిన్ననల్లబెల్లి గ్రామశివారులో తన ఇంటి వద్ద పెరట్లో కట్టివేసిన మేకలను, గేదె దూడలను గతంలో వీధి కుక్కలు కరిచి చంపివేసిన సంఘటనలు జరిగాయని తాజాగా గేదె దూడను కరిచి పీక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధికుక్కలను అదుపు చేయాలని గ్రామపంచాయతీ సర్పంచ్, సంబంధిత అధికారులకు వారు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్ననల్లబెల్లి ప్రధాన రహదారి పక్కన గ్రామశివారులో ఎక్కువగా వీధి కుక్కలు తిరుగుతున్నాయని, ప్రధాన రహదారిపై వెళ్ళే రహదారులను, పాదచారులను వెంట పడి తరుముతున్నాయని దీనిపై గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. వీధి కుక్కల దాడికి ఇప్పటికే మేకలను, పశువులను కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి

**-ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం,తెలంగాణ రైతు సంఘం నాయకులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఉపాధి హామీ పథకం ద్వారా కూలీ పనులు చేస్తున్న ఉపాధి కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీయం పార్టీ అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులు మర్మం చంద్రయ్య, యలమంచి వంశీకృష్ణ పలువురు నాయకులు మండల పరిధిలోని ములకపాడు, లక్ష్మీనగరం గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ప్రతి రోజు చేసిన పనికి స్లిప్పులు ఇవ్వాలని, రెండు పూటల ఫోటో అప్లోడ్ చేయాలని, 333 జీవోను రద్దు చేయాలని, ఎప్పుడు లేనంత విధంగా ఎండ తీవ్రత ఉన్నందున సమ్మర్ ఎలవెన్స్‌ను పునఃరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యం కల్పించాలని పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములకపాడు సర్పంచ్ కల్లూరి దేవీ, కల్లూరి లక్ష్మయ్య, పొడియం బాలరాజు, గోపాలకృష్ణ, పాపారావు, దుర్గ, సేటుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జ్వరపీడితులకు రక్తపూతలు నిర్వహించారు. ఆర్‌డీటీను నిర్వహించగా అందరికి నార్మల్ ఫీవర్‌గా తేలినట్లు వైద్యాధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ .. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖ అందజేసిన దోమతెరలను వినియోగించుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ యొక్క వైద్యశిభిరంలో 54 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్‌ఎంపీలు పరిధి దాటి వైద్యం చేస్తే డిఎం అండ్ హెచ్‌వో ఆదేశాల మేరకు క్లినిక్‌లు సీజ్ చేయబడతాయని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## గురుకుల జూనియర్ కళాశాలల ప్రథమ సంవత్సరం ప్రవేశం కొరకు ధరఖాస్తుల ఆహ్వానం


భద్రాచలం ప్రభాతవార్త:



2023-24 విద్యాసంవత్సరానికి గాను గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం కోర్సుల్లో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ఆదేశానుసారం గిరిజన గురుకుల కళాశాలలో గిరిజన విద్యార్ధులు పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు రూ.100 దరఖాస్తు రుసుం చెల్లించి జూన్ 15లోగా గిరిజన గురుకుల వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు.

## నేత్రనందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయండి

**-బిక్కసాని శ్రీనివాసరావు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు విజయవతం చేయటకు పీఏసీఎస్ బూర్గంపహాడ్ సంఘ కార్యాలయములో సంఘ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంఘ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని, అధికారులకు, పార్టీ ప్రజాప్రతినిధులు, బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ కమిటీకి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సంఘ మానిటరింగ్ అధికారి టి.సూజాత, సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ కార్యదర్శి బివీ ప్రసాద్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏదో ఓ ప్రాంతానికి మేలు చేసి దశాబ్ధి ఉత్సవాలు జరపడం విడ్డూరంగా ఉంది

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచల శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య భద్రాచలం నియోజకవర్గంలో ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న దశాబ్ది ఉత్సవాలు గురించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ భద్రాచల ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించిన ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఈ ప్రాంతానికి మేలు చేసిన విధంగా దశాబ్ది ఉత్సవాలు ఏర్పాట్లు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కరకట్ట పొడవును పెంచి, కరకట్టను పటిష్టపరిచి, గోదావరి వరదల నుంచి భద్రాచలం నియోజవకర్గం ప్రజలకు శాశ్వత పరిష్కారం మీరు చూపెట్టిన తర్వాతే ఇక్కడ దశాబ్ది ఉత్సవాల జరపండి అని అన్నారు.

## ఎమ్మెల్యే రూటే సపరేటు

### పారపట్టి స్వయంగా రోడ్డుపనులు చేసిన శంకర్‌నాయక్



మహబూబాబాద్, జూన్1, ప్రభాతవార్త

రోడ్డు గుంతలు పడటంతో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్వయంగా పారపట్టి పనులు చేసిన సంఘటన గురువారం మున్సిపాలిటికేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మున్సిపాలిటి పరిధిలోని గాంధీపురంలో ఒ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు డ్యామేజ్ అయి గుంతలు పడి ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే వెంటనే తమ వాహనాలు ఆపి పొస్‌వేసి మొరాన్ని తెప్పించి తానే స్వయంగా పార అందుకొని నిర్మోహమాటంగా పనిచేశారు. పనిచేయడమే కాకుండా వెంటనే సంబందిత అధికారులకు ఫోన్‌చేసి మేము తాత్కాళికంగా మాత్రమే పనిచేశామని పూర్తి పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సంఘటనను గమనించిన వాహనదారులు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్థాయిని మరిచి పనిచేసి నలుగురికి ఆదర్శంగా నిలిచారని పలువురు చర్చించుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండీ.ఫరీద్, జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్‌రెడ్డి, కొండ్ర ఎల్లయ్య, జెన్న నవీన్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## హక్కులను కాపాడుకుందాం



మరిపెడ, జూన్1, ప్రభాతవార్త

ఐక్య ఉద్యమాలతో కార్మికహక్కులను కాపాడుకుందామని భవన నిర్మాణ వలస కార్మిక సంఘం(సిఐటియు అనుబంధం) రాష్ట్ర సభ్యుడు బొడ్డు వెంకన్న అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో సిఐటియు 53వ వార్షికోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్యతో కలసి కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. 1970లో కార్మిక రంగంగా సిఐటియు ఆవిర్భవించిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు సిఐటియు కార్మిక సంఘంలో 54రంగాలకు ప్రతినిధిగా ఉంటూ కార్మిక పక్షాన పోరాడుతుందన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషిచేస్తున్న సిఐటియుని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు ధరావత్ వెంకన్న, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరన్న, భద్రు, వెంకన్న, చందు, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

### నేటి నుండి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

### - విద్యుత్ దీపాలతో అలంకరించిన కలెక్టరేట్ భవనం



మహబూబాబాద్, జూన్1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి జరుగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనాన్ని విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా అలంకరించారు. రాష్ట్రదశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ శశాంక సూచించారు. ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో చర్చ జరిగే విధంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. నేటి నుండి 22రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషిచేసి వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

## రైతు దినోత్సవం పండుగలా జరుపాలి



మహబూబాబాద్ రూరల్, జూన్1, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండగలా జరుపాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. గురువారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో ఈ నెల 3వ తేదీన నిర్వహించే రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులతో కలసి గ్రామంలో ఉన్న రైతువేదికను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. 3న రైతు దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవిధంగా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతుదినోత్సవం రోజు రైతులతోపాటు ప్రజాప్రతినిధులు వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూక్య మౌనిక, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు పర్వాల వెంకన్న, పంజాల యాకసాయిలు, ఇస్లావత్ లక్ష్మణ్, రెడ్యా, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ భూముల సర్వే

మహబూబాబాద్, జూన్1, ప్రభాతవార్త



మున్సిపాలిటికేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి(శివాలయం) భూములను గురువారం సర్వే చేశారు. దేశాలయ భూముల సర్వే నెంబర్ 126,127,145లలో రెవిన్యూశాఖ సర్వేయర్, దేవాదాయశాఖ సర్వేయర్‌లు పాల్గొని జాయింట్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో దేశాదాలయ శాఖ పరిశీలకులు నందనం కవిత, సర్వేయర్ అనిల్, కార్యనిర్వహణ అధికారులు కె.వేణుగోపాల్, బిక్షమాచారి, రెవెన్యూ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ దత్తు, రెవెన్యూ సర్వేయర్ సంజీవ వివిధ దేవాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య దేశంలో మహిళలకు రక్షణ లేదు



మహబూబాబాద్ రూరల్, జూన్1, ప్రభాతవార్త

ప్రజాస్వామ్య భారతదేశంలో మహిళలకు రక్షణ కరువైందని, మహిళ రెజ్లర్‌లపై లైంగికంగా వేదింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషన్‌ను అరెస్ట్‌చేయాలని గత 40రోజులుగా మహిళ రెజ్లర్‌లు శాంతియుతంగా నిరసన చేస్తుంటే వారిని బిజెపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్‌చేయించడం దుర్మార్గమైనచర్య అని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య అన్నారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయంలో నిరసన ర్యాలీ చేసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యదేశంలో మహిళలకు జరిగిన అన్యాయానికి నిరసన తెలిపే హక్కులేదా అని ప్రశ్నించారు. దేశానికి పథకాలు తీసుకొచ్చిన వారికి అన్యాయం జరిగితే అండగా ఉండాల్సింది పోయి నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తుందని, పరిస్థితి ఇలాగే ఉంటే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టడంజరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షులు చేపూరి గణేష్, పట్టణ కార్యదర్శి గుండు సురేష్, కొమ్ము మంజుల, మనోహర్, లక్ష్మి, రజిత, ధనమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో మున్సిపల్ కార్మికుల ధర్నా

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

ఇల్లెందు మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణపై మున్సిపల్ కౌన్సిలర్ భర్త దాడి చేశారని ఆరోపిస్తూ గురువారం మున్సిపల్ వర్కర్లు విధులు బహిష్కరించారు. వేకువ జామునే విధులకు వెళ్లాల్సిన కార్మికులు శానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు వార్డు కౌన్సిలర్ భర్త యలమందల వాసు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు విధులు బహిష్కరించి ధర్నా చేశారు.




## ఆర్ఓబిపై ఏర్పడ్డ అగాధానికి మరమ్మతులు చేపట్టాలి

బోనకల్ ప్రభాతవార్త:



బోనకల్లు రైల్వే బ్రిడ్జిపై పెద్ద అగాధం ఏర్పడి ద్విచక్ర వాహనదారులు ఆ గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారని ఇతర వాహనాలు వెళ్ళుటకు ఆగాదం ఆటకంగా ఏర్పడిందని ఆర్అండ్ బి అధికారులు వెంటనే స్పందించి పెద్ద ప్రమాదం జరగకముందే అగాధానికి మరమ్మత్తులు చేపట్టాలని బోనకల్ సిపిఎం గ్రామ శాఖ డిమాండ్ చేసింది. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గ్రామశాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్, శాఖ సభ్యులు బిల్లా విశ్వనాథం, చెన్న లక్ష్మాద్రి, మాజీ సర్పంచ్ భూక్య జాలు, వార్డు మెంబర్ ఉప్పర శ్రీను, బోనకల్ యుపిఎస్ చైర్మన్ బొబ్బిళ్ళపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేయాలి



బోనకల్ ప్రభాతవార్త:

మండలంలోని ఆళ్లపాడు కేవీఎం జెడ్పీపీఎస్ హై స్కూల్‌లో జరిగిన సన్నాహక సమావేశం భాగంగా జూన్ 2వ తేదీన తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. 3వ తేదీ నుంది 9వ తేదీ వరకు బడి బాట కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులను హైస్కూల్‌లో చేరే విధంగా బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఎస్ఎంసీ చైర్మన్ బండి పుల్లయ్య, హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పీఈటీ మాధవరావు, పాల్గొన్నారు.

## దశాబ్ది దినోత్సవాల్లో పేదలకు ఇళ్ల పట్టాలు

ఎర్రుపాలెం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పేద పట్టాలు పంపిణీ చేయాలని గతంలో జరిగిన పూరిళ్ల సర్వే పరిగణలో తీసుకొని లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తహసిల్దార్ తిరుమల చారి అన్నారు. ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో తిరుమలచారి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాలలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎర్రుపాలెం మండలంలో పేదలను గుర్తించి పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేమిడిచర్ల, తక్కెళ్లపాడు, పెగళ్లపాడు, గ్రామాలలోని పేదలకు శతాబ్ది ఉత్సవాలలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎర్రుపాలెం, కొత్తపాలెం గ్రామాల ప్రజలకు పట్టాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు గుర్తించిన గ్రామాలలో నేటి వరు 748 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. 450 ప్లాట్‌లకు లేఅవుట్ తయారు చేసినట్లు తెలిపారు. దరఖాస్తుకు శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తులతోపాటు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జిరాక్సులు జత పరచాలని ఫోన్ నెంబర్, వృత్తి, కులం, ఆదాయం, వివరాలు దరఖాస్తులో పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తులు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని, లేదా తహసిల్దార్ కార్యాయంలో నేరుగా అందించాలని తెలిపారు.




## ట్రేడ్ లైసెన్సుల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 1 - ప్రభాతవార్త: పట్టణంలోని వ్యాపారస్తులందరూ మున్సిపల్ చట్టం 2019ని అనుసరించి ట్రేడ్ లైసెన్సులు తప్పక పొందాలని, ఇందుకోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ రఘు తెలిపారు. వ్యాపారం చేసే ప్రదేశం, వ్యాపారం నిర్వహించే షాపు కొలతల ప్రకారం కేటగిరీల వారీగా ట్రేడ్ లైసెన్సులు అందిస్తారని, వ్యాపారస్తులు తగిన రుసుము చెల్లించి లైసెన్సులు పొందాలని సూచించారు.

## సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా ఖోఖో జట్టుకు తృతీయ స్థానం

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 1 - ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్‌లో ఎంతో అట్టహాసంగా నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీల్లో భాగంగా జిల్లా బాలుర ఖోఖో జట్టు రాష్ట్రంలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి తృతీయ స్థానంలో నిలిచింది. అంతేకాకుండా రజిత పతకంతో పాటు రూ.25 వేలు నగదు బహుమతిని కైవసం చేసుకుంది. కార్మికశాఖా మంత్రి మల్లారెడ్డి, సాట్స్ చైర్మన్ ఆంజనేయ గౌడ్‌ల చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి స్టెల్లా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ జిల్లా జట్టును ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం, డీఈవో సోమశేఖరశర్మ, డీఆర్‌వో అశోక్ చక్రవర్తిలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు

ములకలపల్లి, జూన్ 1 ప్రభాతవార్త : ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తిమ్మంపేట సబ్‌సెంటర్‌లో పాత గుండాలపాడు, కొత్త గుండాలపాడు, పగడాలనగర్ గ్రామాల్లో వైద్యులు సాయికల్యాణ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 155 మంది రోగులకు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం అందించిన దోమతెరలు వాడాలని సూచించారు. ఈ శిబిరంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జేతూరామ్, మలేరియా ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ చైతన్య, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకృష్ణ, ఏఎన్‌ఎం రమాదేవి, దేవి, ఆశాలు పాల్గొన్నారు.



# దళిత జాతిపై దాడి సహించం

**- నింధితులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త: ఇటీవల ఖమ్మంలో దళిత యువకుడు చీకటి కార్తీక్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆఆర్ జయంతి రోజున పాల్వంచ పట్టణానికి చెందిన దళిత యువకుడు చీకటి కార్తీక్‌పై బీఆర్ఎస్ గుండాలు విచక్షణ రహితంగా దాడులు చేశారన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి పువ్వాడ అజయ్‌ను విమర్శించారనే ఒకే ఒక కారణంతో దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే వనమా విలేఖరుల సమావేశం పెట్టి మంత్రి పువ్వాడ జోలికి వస్తే ఊరుకునేది లేదని చెప్పడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. నాలుగు పర్యాయాలు వనమాను నియోజకవర్గంలో గెలిపించుకున్న వారిలో దళిత సమాజం ఉందని ఆయన గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన వనమా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను విమర్శించిన విషయాన్ని మర్చిపోయినట్లున్నారని అన్నారు. కార్తీక్‌పై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్టర్నేట్ వైద్య సేవలు భేష్

**- ఉదయ నేచర్ క్యూర్ సెంటర్‌ను ప్రారంభించిన డాక్టర్ రమేష్‌బాబు**



కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 1 - ప్రభాతవార్త: ప్రజల్లో ఆరోగ్య అవగాహనను పెంపొందించాలంటే ఆయుష్ విధానాలు ఎంతో తోడ్పతాయని, సీనియర్ శస్త్ర చికిత్స నిపుణులు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ రమేష్‌బాబు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉదయ నేచర్ క్యూర్ సెంటర్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయుష్ విధానాలను లక్ష్యంగా పెట్టుకొని గత ఆరు సంవత్సరాలుగా వైద్య సేవలు నిర్వహిస్తున్న హెచ్ఆర్ సుగుణారావును ఆయన అభినందించారు. అల్లోపతి అండ్ ఆయుర్వేదం, ఆక్యుప్రెషర్, ఆక్యుపంక్చర్, యోగా అండ్ నాచురోపతి, యునాని, సిద్ధ వైద్యం, హోమియో అండ్ హోమ్ రెమిడీస్‌లపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలంటే ఇలాంటి ఆల్టర్నేటీవ్ థెరపీస్‌ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికేర్ అధినేత డాక్టర్ ఉపేందర్‌రావు, ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు కనకరాజు, మాస్టర్ ఇకే నిర్వాహకులు గోపాలరావు, డాక్టర్ బి.కృష్ణయ్య, ఎంపీఐ సంగం వెంకటపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన కంటివెలుగు

ములకలపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలంలో మంగపేట పీహెచ్‌సీ పరిధిలోని 18 పంచాయతీల్లో గురువారంతో ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు రెండవ విడత కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. 19 రామచంద్రాపురంలో ప్రారంభమైన కంటివెలుగు నేడు పాతగంగారంలో పూర్తయింది. సాధారణ సెలవులు కాకుండా 123 పనిదినాలు సిబ్బంది పనిచేశారు. మొత్తం 18 పంచాయతీల్లో 14,059 జనాభాకు కంటిపరీక్షలు నిర్వహించి 3333 మందికి రీడింగ్ గ్లాసెస్ అందించారు. 1375 మందికి 4705 మందికి కంటి అద్దాలను అందించి 1172 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్ చేయించడానికి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. కంటివెలుగుకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు, మండల అధికారులు, పంచాయతీ స్థాయి అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లకు పీహెచ్‌సీ వైద్యులు సాయికల్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 18న మంచినీళ్ల పండుగ

**- మిషన్‌భగీరథ ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం**

పాల్వంచ, జూన్ 1 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో భాగంగా ఈ నెల 18వ తేదీన మంచినీళ్ల దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివకుమార్ అన్నారు. మండలంలోని తోగ్గూడెం గ్రామ పంచాయతీలో మిషన్ భగీరథ సూపరిండెంట్ ఇంజనీర్ పరిశీలంచారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ప్రతీ ఒక్క గడపకు నీరు అందించాలంటూ సర్పంచ్‌లు, కార్యదర్శులకు సూచించారు. ఈ మేరకు సీఎంవో సినమతా సబర్వాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన అంశాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. భగీరథ నీటి శుద్ధి కేంద్రాలు, గ్రామాల్లో వేడుకలు జరపాలని, నాడు మంచినీళ్ల కోసం పడనడ కష్టాలను, నేడు మిషన్ భగీరథతో అవుతున్న తాగునీటి సరఫరాను గ్రామస్తులకు వివరించాలని చెప్పారు. గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులను వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ గ్రిడ్ నళిని, ఈఈ ఇంట్రా తిరుమలేష్, డీఈలు, ఏఈలు, ఓఅండ్‌ఎం సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



# దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## - విలేఖరుల సమావేశంలో

## డైరెక్టర్ (పా) బలరాం




కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ వ్యాప్తంగా శుక్రవారం జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, దశాబ్ది ఉత్సవాల సంబురాలు అంబరాన్నంటేలా నిర్వహించాలని సంస్థ డైరెక్టర్ (పా) బలరాం అన్నారు. గురువారం హెడ్డాఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు సంస్థ వ్యాప్తంగా 11 ఏరియాల్లోని అన్ని గనులు, ఓసీలు, వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా ఏరియాల జీఎంలు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులను ఆహ్వానించాలన్నారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్, ఎస్పీలను కూడా ఆహ్వానించి ఈ ఉత్సవాల్లో భాగస్వాములను చేయాలన్నారు. 5వ తేదీన ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగే వేడుకల్లో అందరూ పాల్గొనాలని చెప్పారు. 2వ తేదీన హెడ్డాఫీస్ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం, అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ, తర్వాత హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీనివాస్, జీఎం పర్సనల్ కుమార్‌రెడ్డి, జీఎం పర్సనల్ వెల్ఫేర్ కే.బసవయ్యలు పాల్గొన్నారు.

# జయశంకర్ బడిబాటను విజయవంతం చేయండి



లక్ష్మీదేవిపల్లి, జూన్ 1 - ప్రభాతవార్త: తెలంగాణ విద్యాశాఖ ఆదేశం మేరకు మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అద్యక్షత వహించిన పాఠశాల హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి మాట్లాడుతూ... పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఆదేశం మేరకు ప్రతీ ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు మరి ఎక్కడా లేవని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం తయారు చేస్తోందని, అనేక మౌలిక వసతులతో పాటు సంపూర్ణ ఇంగ్లీష్ మీడియంతో పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో బోధన, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, రెండు జతలు యూనీఫాం, అధునాతన బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డులు, సన్న బియ్యంతో పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. ఈ నెల 3 నుంచి 17వ తేదీ వరకు మన ఊరు మనబడిలో భాగంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో ప్రతీ తల్లిదండ్రులు అర్హులైన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, ఏఎన్‌ఎం శాంతిప్రియ, ఎస్‌ఎంసీ సభ్యులు సుశాంత్, సునంద, కల్యాణి, మణెమ్మ, స్వప్న, రాధిక, శ్రీలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో చంద్రుగొండ విజయవంతం




చంద్రుగొండ, జూన్ 1 - ప్రభాతవార్త: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అతవాలే తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అద్యక్షుడు మద్దిశెట్టి సామేల్ ఆధ్వర్యంలో జరిగిన మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ జరిగినటువంటి ర్యాలీని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధానంగా చంద్రుగొండ మండల పరిధిలోని చంద్రుగొండతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ఇల్లు లేనటువంటి నిరుపేదలను ప్రభుత్వం గుర్తించి సొంతింటి స్థలం కలిగి ఉన్నటువంటి ప్రతీ ఒక్కరికీ ఐదు లక్షల రూపాయలను మంఊరు చేయాలని, 2005 కంటే ముందు నుంచి ఎవరైతే పోడు భూముల సాగులో ఉన్నారో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా కుల, మత బేదాలకు సంబంధం లేకుండా ప్రతీ ఒక్క రైతుకు ఐదు ఎకరాల సుమారు రైతుబంధు, అలాగే పట్టాలు మంజూరు చేయాలని, అంగన్‌వాడీ లేనటువంటి గ్రామాల్లో, అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించాలని, మంచినీటి సదుపాయం, కరెంట్ సదుపాయం, రోడ్డు నిర్మాణం లేనటువంటి గ్రామాలను ప్రభుత్వం గుర్తించి సౌకర్యాలు కల్పించాలని, పలు మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదే క్రమంలో ఆర్‌బీఐ పార్టీ కార్యకర్తల మీద కావాలని కొంత మందిరి తప్పుడు కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. అవి వెంటనే మానుకోవాలని, పలు సమస్యలపై ఈ రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆర్‌పీఐ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేసుపాక నరసింహారావు, ఇస్రం



శ్రీనివాసరావు, కేవీఆర్ మూర్తి, సుధాకర్, వర్సా వెంకన్న, ఈసం రవి, కుంజా నాగేంద్రబాబు, కిన్నెర శేషు, ఈసం నాగలక్ష్మీ, వర్స మంగ, ఈసం నర్సమ్మ, ఊకె భవాని, భానోత్ జ్యోతి, వర్సా సీత, గుగులోత్ సుష్మ, గుగులోత్ నాగేశ్వరరావు, గుగులోత్ రమేష్, లకావత్ లలిత, కోడెం సీతాకుమారి, కొదురుపాక నిర్మల, బొర్రా నాగమణి, కొప్పుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన ఉచిత యోగా శిక్షణా తరగతులు



కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 1 - ప్రభాతవార్త: జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో చుంచుపల్లి హైస్కూల్‌లో నెల రోజుల పాటు విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యోగా గురువు కొచ్చెర్ల కమలారాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత యోగా శిక్షణ తరగతులను నిర్వహించారు. మొత్తం 40 మంది విద్యార్థులు శిక్షణ పొందగా వారికి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో బీహెచ్‌ఈఎల్ డిప్యూటీ మేనేజర్ నవీన్‌కుమార్, డాక్టర్ బాబురావుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు.

# బడిబాట కార్యక్రమం ప్రారంభం



కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 1 - ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గొల్లగూడెం 16వ వారునడలో బడిబాట కార్యక్రమాన్ని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అధ్యక్షతన ప్రారంభించారు. పిల్లలు ప్రతీ ఒక్కరు కూడా చదువుపై అత్యంత శ్రద్ధ వహిస్తూ ఎన్నో ఉన్నత శిఖరాలను అదిరోమించాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, శివకుమారి, రాజ్యలక్ష్మీ , పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోస్టాఫీస్‌లలో ఆధార్ నమోదు కేంద్రాలు ప్రారంభం

కొత్తగూడెం టౌన్, జూన్ 1 - ప్రభాతవార్త: కొత్తగూడెం ప్రధాన తపాలా కార్యాలయం, ఇల్లెందు తపాలా కార్యాలయాల్లో ఆధార్ నామోదు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి తెలిపారు. ఈకేంద్రాల్లో ఆధార్ సవరణలు అడ్రస్ మార్పు, పుట్టిన తేదీల్లో తేడాలు ఉన్నచో సరైన ఆధారాలు సమర్పించిన యెడల సవరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ లింక్ చేయడం లాంటివి కూడా చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఆదివాసీ బిడ్డలకు సామూహిక సీమంతాలు

చర్ల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాళ్లాపురం గ్రామంలో 12 మంది ఆదివాసీ గర్భిణీ మహిళకు చర్లకు చెందిన జవ్వాది కటుంబం ఆధ్వర్యంలో చర్ల పిహెచ్‌సి సహకారంతో గురువారం సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణి మహిళలకు సాంప్రదాయబద్ధంగా పసువు, కుంకుమ పెట్టి చీర, గాజులు బహూకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ దివ్యనయన మాట్లాడుతూ.. ఇటువంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టిన జవ్వాది మురళీకృష్ణ, వెంకటనర్సమ్మ దంపతులను అభినందించరు. అనంతరం కార్యక్రమ నిర్వాహకుడు జవ్వాది మురళికృష్ణ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పేదలకు సేవచేయడం సంతోషం కలిగిస్తోందని అన్నారు. గడిచిన మూడేల్లుగా తమ కుటుంబం



అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. జూన్ చివారి వారంలో చత్తీస్‌గడ్ సరిహద్దులోని ఎర్రంపాడు గ్రామ గిరిజన మహిళలకు తమ కుటుంబం ద్వారా సాముహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టరన శిరీష, సిడిపిఒ చైతన్య, డిపిఎంలో చింతా సత్యనారాయణ, ఆడెపు ముత్యాలరావు, హెచ్‌ఈఓ వేణుగోపాలకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు దొడ్డి తాతారావు, సూపర్వైజర్లు వెంకటనర్సమ్మ, పుష్పావతి, రాంప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వరూప, పెద్దాడ ఆశాలత, పటేల్ వెంకటేశ్వర్లు, లంకా వెంకట్, జవ్వాది శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారానికి భారీగా తరలివెళ్లిన కార్మికులు

**-వేజ్ బోర్డ్ కమటీ సభ్యులుగా**

**సానికొమ్ము ప్రమాణ స్వీకారం**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ కమిటీ మెంబర్‌గా గురువారం హైదరాబాద్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఐటీసీ భద్రాచలం యూనిట్ నుండి కార్మికులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రధాన సలహాదారులు, ఎమ్మెల్సీ పల్లా



రాజేశ్వరరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందు చైర్మన్‌గా ఎన్నికైన పి.నారాయణ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరంం కమిటీ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా చేపట్టిన వారిని కార్మిక శాఖ మంత్రి సిహెచ్.మల్లారెడ్డి,న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జి రాంబాబు, రాష్ట్ర బాధ్యులు, వివిధ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులు, అభిమానులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లోనైనా ఆదరించండి

**1969 తొలి ఉద్యమకారుల ఆవేధన**

ఖమ్మం, జూన్ 1, ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి జైలు జీవితాలను గడిపి నేడు వృద్ధాప్య దశలో ఇబ్బందులు పడుతున్న 1969 తొలి తెలంగాణ ఉద్యమ కారులమైన మమ్ముల్ని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లోనైనా ఆదరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంఓల ఆయన మాట్లాడుతూ 1969 నుండి ప్రత్యక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసి సర్వం కోల్పోయి వృద్ధాప్య దశలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2015లో 50 మందిని 1969 ఉద్యమ కారులుగా గుర్తించి ఖమ్మం జిల్లా కలెక్టర్



కార్యాలయంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా సన్మానం చేశారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ పరంగా మాకు ఎటువంటి సహకారం అందింలేదన్నారు. జూన్ 2 నుంచి దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో తొలి ఉద్యమకారులుగా గుర్తించి మాకు పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైలు, బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య రక్షణ సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోయ వెంకట నారాయణ, కల్వకుంట్ల హనుమంతరావు, కొండ మనోహర్, గట్టు మోహన్‌రావు, పసుపులేటి కృష్ణమూర్తి, ప్రకాష్‌రావు, నర్సయ్య, కూరపాటి కృష్ణమూర్తి, తప్పీ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో ఓ బావిలో దూకే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకన్న సంఘటన గురవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్‌లోని యాదవ్ బజార్‌కు చెందిన కొప్పుల ముత్తమ్మ(80) తన ఇంటి సమీపంలోని ఓ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. నీళ్ల కోసం బావి దగ్గరకు వెళ్లిన స్థానికులు గమనించి బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతురాలికి ఐదుగురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి కటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమాచార హక్కు చట్టం కింద నివేదిక ఇవ్వాలి

**-అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం రెవెన్యూ కార్యాలయంలో నకిలీ కుల సర్టిఫికేట్లు, అక్రమ కట్టడాలు అక్రమ భూ పట్టాలు ఇచ్చిన దానిపై సమాచార హక్కుచట్టం కింద ధరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు నాకు ఎటువంటి సమాచారం అదికారులు ఇవ్వలేదని అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారులకు గురువారం ఒక వినతిపత్రం సమర్పించారు. సమాచార హక్కు చట్ట కింద తాను పెట్టుకున్న ధరఖాస్తుకు ఇంతవరకు సమాచారం అందించలేదని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు జెట్టి వెంకటేశ్వర్లు, మోతుకూరి ఆశీర్వాదం, టీఆర్ఎస్ నాయకుడు వీరమాచినేని కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంవత్సరం ఆరంభానికి ముందే ఉపాధ్యాయులను నియమించాలి -టీపీటీఎఫ్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ, కన్వర్డెడ్ ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ఉపాధ్యాయలను నియమించాలని గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు డేవిడ్‌రాజ్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగిందని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి మునిగడప రామాచారి తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులుగా నియమింపబడినందుకు డేవిడ్‌రాజుకు శుభాకాంక్షలు తెలపడం జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న డిప్యూటేషన్‌లను సమీక్షించాలని, భవిష్యత్తులో డిప్యూటేషన్‌లు పారదర్శకంగా నియమించాలని, స్పోర్ట్స్ ఆఫీసర్‌ను నియమించాలని, ప్రతి పే సెంటర్ ఆశ్రమ పాఠశాలకు క్లర్కును నియమించాలని, వ్యక్తిగత ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రాతినిధ్యాలను పరిశీలిస్తానని గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు డేవిడ్‌రాజు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పాఠశాలలను సందర్శించిన జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని ఎంపీపీఎస్ అంజనాపురం, ఎంపీపీ ఎస్ గాంధీనగర్ సారపాక పాఠశాలను జిల్లా సెక్టోరిల్ ఆఫీసర్ అయినటువంటి క్వాలిటీ కోఆర్డినేటర్ నాగరాజుశేఖర్, ఐఈ కోఆర్డినేటర్ సైదులు మన ఊరు మనబడి పాఠశాలలో ఇనాగ్రేషన్‌కు రెడీగా ఉన్న పాఠశాలను గురువారం సందర్శించడం జరిగింది. ఉచిత యూనిఫామ్స్ పాఠశాలకు చేరాయి. పాఠశాల ప్రారంభం నాటికి మండలంలోని అన్ని పాఠశాలలకు పుస్తకాలు, యూనిఫామ్స్ రెడీగా ఉన్నాయి. మండలంలోని పాఠశాల సందర్శించడం జరిగింది.



# నేటి నుంచి దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం

**జిల్లాలో పండుగ వాతావరణం**

**21 రోజులపాటు అధికారులు**

**అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్**

ఖమ్మం ప్రభాతవార్త




నేటి నుండి 21 రోజులు పాటు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసీలోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుండి మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, మండల వ్యవసాయ




అధికారులతో జిల్లా కలెక్టర్ వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ 21 రోజుల పాటు జరిగే వేడుకలను అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. జూన్ 3న చేపట్టే తెలంగాణ రైతు దినోత్సవానికి పగడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రైతు వేధికలో చేపట్టే ఈ కార్యక్రమానికి ఆయా క్లస్టర్ల పరిధిలో వచ్చే గ్రామాల నుండి రైతులను సమీకరించాలన్నారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ద్వారా రైతులు రైతు వేధికకు ఊరేగింపుగా చేరుకోవాలన్నారు. రైతు వేధికలను ఒక రోజు ముందస్తుగానే విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. సమావేశం ఏర్పాటు చేసి రైతు బంధు, రైతు భీమా, తదితర సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. రైతు భీమా లబ్ది పొందిన కుటుంబంతో వారు పొందిన సాయం గురించి వారితోనే పంచుకోవాలన్నారు. ముందస్తు సాగు పంట , పంట మార్పిడిలపై అవగాహన కల్పించి ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు వేధికలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై స్క్రీన్‌పై డ్యాకుమెంటరీ ప్రదర్శించాలన్నారు. రోజు వారి కార్యక్రమాలను ఫోటో గ్రఫి తీయించాలన్నారు. వేసవిదృష్ట్యా షామియానాలు, త్రాగునీరు, భోజనాలు సౌకర్యవంతంగా ఏర్పాఉ చ ఏ చేయాలన్నారు. అనంతరం పంట సాగు పద్ధతులపై వ్యవాసయ శాఖ రూపొందించిన గోడ పత్రికలను, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. వీడియో కాన్ఫిరెన్స్‌లో అ ధనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వివి. అప్పారావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ నిర్మల, ఏడిఏ సరిత తదితరులు పాల్గొన్నారు.

# వీధికుక్కల స్వైర విహారం..తొమ్మిది మందికి గాయాలు

**కొత్తగూడెం టౌన్, జూన్ 1 - ప్రభాతవార్త:** కొత్తగూడెం మున్సిపాలిటీలో వీధికుక్కస్వైర వివాహం చేస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని లెనిన్ నగర్‌లో శుక్రవారం ఏకంగా 9 మందిని గాయాలు పాలు చేశాయి. ఏదో ఒక పని నిమిత్తం ఇంటి నుంచి బయటికి వచ్చే స్థానికులపై దాడి చేయడంతో బయటికి వచ్చేందుకు జనం జంకుతున్నారు. వెంటనే స్థానికులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. వీధి కుక్కలు రెచ్చిపోతున్నా మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్కటిగా కాకుండా కుక్కలు మొత్తం గుంపులు గుంపులుగా వెళ్తూ ప్రజలను భయపెడుతున్నాయి. వెంటనే వీధికుక్కలను నివారించాలని, వాటి బారి నుంచి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పని భద్రత కల్పించాలి

**-ఐఎఫ్‌టియు రాష్ట సహాయ**

**కార్యదర్శి జి.రామయ్య డిమాండ్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో వాగ్దానం చేసిన మోటార్ సైకిల్‌ను వెంటనే ఇవ్వాలని, ఉపాధి భద్రతతో కూడిన చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. గురువారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెంగాణ ప్రగతి శీల భవన నిర్మాణ ఇతర కార్మికుల సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పేరబోయిన ఎంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ.. సంక్షేమ బోర్డులో వేలాదిమంది కార్మికులు బెనిఫిట్స్ కోసం అప్లై చేసుకుని సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ రావట్లేదని వారు ఆరోపించారు. పెళ్లి కానుకను రూ.50వేలు పెంచాలని, నేచురల్ డెత్‌ను ఐదు లక్షలు, యాక్సిడెంట్ డెత్‌కి 10లక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు పెన్షన్ను 50 సంవత్సరాలు దాటిన వారికి రూ.5వేలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసి పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గొడుగు విజయ్, జిల్లా సహాయ కార్యదర్శి శీలం లెనిన్, జిల్లా నాయకులు జి.రవీందర్, బి.రమేష్, బి.కోటేశ్వరరావు, కందుల వెంకటేశ్వర్లు, మేక వెంకయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.




## బ్యాగుల కుట్టుమిషన్‌లను ప్రారంభించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



మహాత్మగాంధీ పట్టణ సమాఖ్య- మెప్మా, నగరపాలక సంస్థ, ఖమ్మం వారు కొత్తగా కొనుగోలు చేసిన జ్యూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగుల కుట్టుమిషన్లను మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ప్లాస్టిక్‌ను నిషేదించాలి, పర్యావరణమును సంరక్షించాలి అనే సద్దుదేశంతో శిక్షణ పొంది ఖాళీగా ఉంటున్న మహిళా స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనోపాధిని కల్పించుటకు, మహాత్మగాంధీ పట్టణ సమాఖ్య నిర్వహించుతున్న పట్టణ జీవనోపాదుల కేంద్రం(సిఎల్‌సి) నందు ఈ యంత్రాలను కొనుగోలు చేసి 15 మందికి జీవనోపాధి కల్పించడం జరిగింది. అదేవిధంగా నగరపాలక సంస్థ(మెప్మా) రిసోర్స్ పర్సన్స్ సమావేశములో, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవలను మీ డివిజన్‌లో తేదీల వారిగా ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లేశ్వరి, కార్పొరేటర్ బి.శ్రీనివాస్‌రావు, మెప్మా సిబ్బంది పి.శ్రీదేవి, అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ శావల సుజాత, డిఎంసి బి.వెంకటేశ్వర్లు. ఏడిఎంసి జి.సుజాత, టిఎంసి ద్రౌపతి, ఉపేంద్రమ్మ కమ్యూనిటి ఆర్గనైజర్లు రిసోర్సుపర్సన్లు, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు కె.జ్యోతి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న మాజీ ఎంపి పొంగులేటి

**పినపాక ప్రభాతవార్త:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించనున్నట్లు పొంగులేటి సైన్యం అభిమానులు ఉడుముల రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనలో భాగంగా మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించి, పలు వివాహ వేడుకల్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. మండలంలోని పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రవీందర్‌రెడ్డి కోరారు.

## జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త:** జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లా అభివృద్ధిలో అగ్రభాగంగా ఆదర్శంగా నిలిపేందుకు అందరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## దశాబ్ది ఉత్సవాల సందర్బంగా ప్రత్యేక పూజలు

**పాల్వంచ, జూన్ 1 - ప్రభాతవార్త:** మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2012-23ను పురస్కరించుకొని దేవాలయాలను విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలతో, అరటి, కొబ్బరి, మామిడి ఆకులతో అలంకరణ ఏర్పాటు చేయడంతో పాటు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి వేద పండితులతచే వేద పారాయణం, లలిత సహస్ర నామ హోమం, అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష పుష్పార్చన, కుంకుమ పూజలు, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు జరుగుతాయని తెలిపారు.




## బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు సీపీఎం మద్దతు

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూన్1:</u>




మణుగూరు మండలంలో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. గురువారం ఈ కాంట్రాక్టు కార్మికుల సమ్మె శిబిరాన్ని సీపీఎం నాయకులు సందర్శించి తమ మద్దతు తెలిపారు. అనంతరం సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, రమేష్, భిక్షపతి, నాగేష్, శేశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆర్టీసీ బస్సుపాస్ పంపిణీ

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూన్1:</u>



మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో గురువారం వికలాంగులకు 50శాతం రాయితీతో బస్సుపాస్‌లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుగాను 50శాతం రాయితీ మినహా మిగిలిన శాతం డబ్బులు చెల్లించి బస్సుపాస్‌లు తీసుకోవాల్సి ఉండగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ఎన్ రాజు ఆధ్వర్యంలో 50శాతం డబ్బులు చెల్లించి వికలాంగులకు బస్సుపాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌నాయక్, అజయ్, క్రాంతికుమార్, బొలిశెట్టి నితిన్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**-మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్**

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూన్1:</u>



నాణ్యమైన విద్యకు కేరాఫ్‌గా మారిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరును విద్యార్థులు మొదటి ఆప్షన్‌గా ఎన్నుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ కోరారు. ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న కళాశాలలో విద్యార్థులను తల్లి దండ్రులు చేర్పించాలని, ముందు విద్యార్థులు దోస్త్ ఆన్‌లైన్‌లో చేయించుకోవాలని అన్నారు. మొదటి దశ ప్రవేశాల కోసం వెంటనే అన్ని వివరాలను దోస్త్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని కళాశాలను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్ళలో జాప్యాన్ని నిరసిస్తూ అన్నదాతలు రాస్తారోకో

<u>అశ్వాపురం,జూన్01,ప్రభాతవార్త.</u>




ధాన్యం కొనుగోళ్ళలో జాప్యం,కాంటాలైన ధాన్యం బస్తాలను ఎగుమతులు చేయపోవడం, మిల్లర్ల వద్దకు పంపిన లారీలు దిగుమతి కాకపోవడం,తరుగు పేరుతో కి ్వంటాలుకు 8నుండి 10కిలోలు కటింగ్ చేస్తుండటంతో విసుగుచెందిన అన్నదాతలు గురువారం రోడ్డెక్కారు.మండలంలో పండిన యాసంగి ధాన్యాన్ని అశ్వాపురం,నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘాల ఆధ్వర్యంలో సేకరిస్తున్నారు. విత్తనం విత్తిననాటి నుండి వరికోసేవరకు విసుగుచెందని అన్నదాతలు ధాన్యాన్ని అమ్ముకోవడంలో నానా తంటాలు పడుతున్నారు.ఒకవైపు అకాలవర్షాలు,మరోవైపు ధాన్యం ఆరలేదని,గింజ పక్వానికి రాలేదని, కొన్నిరకాల ధాన్యాన్ని మిల్లర్లు తిరస్కరించడం, ధాన్యం ఎగుమతి అయిన లారీలు ట్రాక్టర్లు రోజులకొద్దీ మిల్లులవద్ద దిగుమతులు కాకపోడంలాంటి సమస్యలతో రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నారు.రైతును రాజునుచేస్తానన్న కేసీఆర్ పాలనలో రైతులకు ఇన్నితిప్పలా అంటూ అఖిలపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు.జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ మణుగూరు-కొత్తగూడెం ప్రధానరహదారిపై మొండికుంటలో రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోవద్దకు చేరుకున్న సీఐ చెన్నూరి శ్రీనివాస్ రైతులబాధలు అర ్ధం చేసుకొని, అడిషనల్ కలెక్టర్,డీఎస్ఓ,మిల్లర్లతో మాట్లాడి మూడురోజుల్లో ధాన్యం మొత్తం ఎగుమతులు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, డిసిసిబి ఉమ్మడిఖమ్మం జిల్లా డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,జిల్లా మండలపరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్,ఎస్కే ఖదీర్,అఖిలపక్ష ముఖ్యనాయకులు కొండాబత్తుల ఉపేందర్, కమటం వెంకటేశ్వరరావు,పినికేసి సుధాకర్‌రెడ్డి, ముస్కు శ్రీనివాసరెడ్డి,పగడాల కరుణాకర్‌రెడ్డి, ఆవుల రవి,రైతులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పాయం

<u>పినపాక ప్రభాతవార్త:</u>



పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు శుభకార్యాల వేడుకలలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా కోర్స శివశంకర వరప్రసాద్, శాంతిల వివాహ వేడుక బయ్యారం క్రాస్ రోడ్డు గల జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరగగా వేడుకల్లో పాల్గొన్న పాయం వెంకటేశ్వర్లు నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణపురం గ్రామానికి చెందిన వార మహేష్ కుమారుడు రాజ సంకీర్తన్, శరణ్య వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పొట్లపల్లి పంచాయతీ గడ్డిగూడెం గ్రామానికి చెందిన కంసాని సంజీవరెడ్డి, దుర్గమ్మ దంపతుల కుమార్తె కరుణ, లింగారెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నతూన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పొట్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ కస్తూరి లింగయ్య, గోరంట్ల కనకయ్య, ఉడుముల రవీందర్‌రెడ్డి, తాళ్ల గుట్టయ్య, నవ్వాతి శీను, వార శంకర్, బండారి సాంబ, ఆరె సీతయ్య, టీవీ సుబ్బారెడ్డి, కటుకూరి శ్రీనివాసరావు, దొడ్డపునేని మధుకుమార్, పాతూరి వెంకన్న, కారం నాగేంద్రబాబు, గోనె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి 122 శాతం నమోదు

**- ఈ నెల 5న ఏరియాలో రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్**

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూన్1:</u>



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి సంస్థ నిర్ధేశించి బొగ్గు లక్ష్యం 10,18,500 లక్షల టన్నులకు గాను 12,40.452లక్షల టన్నులు సాధించామని ఏరియాలో 122 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు జీఎం దుర్గం రాంచందర్ తెలిపారు. ఆయన గురువారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితోనే సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించామని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిపైనే ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గడిచిన మాసంలో 12,56,141 లక్షలటన్నులు బొగ్గు రవాణ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఓబీ బర్డెన్ 15.00లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 13.76 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందన్నారు. ఈ నెల 2నుంచి 22 వరకు 21 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శతాబ్ధి ఉత్సవాలు నిర్వహింజడం జరుగుతుందని, అందులో భాగంగా ఈనెల 5న మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంతో సింగరేణి ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు హాజరవుతారన్నారు. అందరూ దశాబ్ధి ఉత్సవాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఇందు కోసం భద్రాద్రి స్టేడియంను ముస్తాబు చేస్తున్నట్లు, ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి. నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నర్సి రెడ్డి, డీజీఎంలు సలగల రమేష్, అనురాధ, డివైసీఎంవో మేరీకుమారి, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన సత్తుపల్లి పట్టణం

### రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రభుత్వ కార్యాలయాలు



**సత్తుపల్లి,జూన్ 1,ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి కే సీఆర్ పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాలను నేటి నుంచి 21రోజుల పాటు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో గురువారం మున్సిపల్ చైర్మన్



కూసంపూడి మహేష్, కమిషనర్ కోదూరి సుజాత, సిబ్బంది ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం మరియు కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహం, నాలుగు సింహాల చిహ్నాంకు రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించి ముస్తాబుచేశారు. అదే విదంగా రింగ్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరణలు చేశారు. కొత్తూరు రైతు వేధిక వద్ద సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**మరిపెడ, జూన్1, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను గ్రామాలల్లో అంగరంగ వైభవంగా నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని పురుషోత్తమాయగూడెం, గిరిపురం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న దశాబ్ధి ఉత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఈ నెల 2నుండి 22వరకు నిర్వహించే దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 3న రైతుదినోత్సవం సందర్భంగా ఉత్సవ వేడుకల్లో అధికంగా రైతులు పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతులకొరకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన రైతులందరు సద్వినియోగం చేసుకొని ఆర్ధికంగా స్థిరపడాలన్నారు. ఈ పరిశీలనలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, ఎంపిడివో ధన్‌సింగ్, సర్పంచ్‌లు నూకల అభినవ్‌రెడ్డి, పెద్దబోయిన జనార్ధన్, కార్యదర్శి దొంతు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ప్రతిపాదికన దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్, జూన్1, ప్రభాతవార్త**

మహిళ శిశు వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమం హైద్రాబాద్ వారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయనున్న డిస్టిక్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ నందు కాంట్రాక్ట్ బేసిస్‌లో మార్చి 2026వరకు పనిచేయుటకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఆర్.వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఒక పోస్టు, స్పెషల్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఒక పోస్టు, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ ఒకపోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంయుక్తంగా జారీ చేసిన సంపూర్ణ సురక్ష అవగాహణ కార్యక్రమం గురువారం ఇల్లెందులో నిర్వహించారు. ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ పి.శిరీష్‌కుమార్, ఆర్‌ఎంవో డాక్టర్ జి.హర్షవర్ధన్, డాక్టర్ బన్సీలాల్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుంచి కొత్తబస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ కె.జయరాజ్, ఖతిజాబేగం, కె.స్వామి, ఎం.వెంకటేశ్వర్లు, జయ, ఎస్తేర్‌రాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు యూనిఫామ్ పంపిణీ



**కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :**

కామేపల్లి గ్రామ పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు ఉప సర్పంచ్ అజ్మీరా అర్జున్ యూనిఫాంను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారికి ఆయన విధులు పట్ల పలు సూచనలు, సలహాలు చేశారు.అదే విధంగా బూట్లు, హ్యాండ్ గ్లౌజ్‌లు,క్యాప్‌లు కూడా తన చేతులు మీదుగా పంపిణీ చేశారు.స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి యూనిఫామ్ పంపిణీ చేసిన ఉప సర్పంచ్ అర్జున్‌కు మల్టీ పర్పస్ వర్కర్లు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ పెండ్ర అనిల్‌కుమార్,మల్టీ పర్పస్ వర్కర్లు అజ్మీరా రమేష్,పెరుగు శ్రీను,కన్నెబోయిన హనుమంతరావు,అజ్మీరా నవీన్,అజ్మీర భక్తియా,శీలపాక శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద పని చేస్తున్న కూలీలకు టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. సుమారు 300 మంది కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ....ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలకు వడదెబ్బ తగిలే అవకాశం లేకపోలేదని కావున జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పని పూర్తి చేసుకోని ఇంటికి బయలుదేరి ముందు కూలీలకు మజ్జిగ పంపిణీ చేయాలని కోరారు.మజ్జిగ పంపిణీ చేయడం పట్ల లక్ష్మణ్‌నాయక్ కు ఉపాధి కూలీలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో జివిఎస్,ఏపివో అద్దంకి శ్రీరాణి,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, భూక్యా శ్రీనునాయక్,పేరసాని సందీప్, టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర మీడియ కన్వీనర్ అజ్మీరా వీరునాయక్, ఉపాధ్యాయుడు, టీఎస్‌టీటీఎఫ్ ఆళ్ళపల్లి మండల ప్రధాన కార్యదర్శి అంగోత్ రమేష్,గండు సాగర్, భావ్‌సింగ్, ప్రేమసింగ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు ఏరియాలో 138 శాతం బొగ్గు ఉత్పత్తి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి ఇల్లెందు ఏరియాలో మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక వివరాలను ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. మే 2023 నెలకు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి 2.60 లక్షల టన్నులకు గాను 3.59 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 138 శాతం ఉత్పత్తి చేశామని వివరించారు. అలాగే 2.42 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా 0.69 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌పీహెచ్‌పి ద్వారా 1.39 లక్షల టన్నులు మొత్తం 4.50 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేసినట్లు వివరించారు. మే నెలలో 67 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు, ఉద్యోగులను, సూపర్‌వైజర్లను జీఎం అభినందించారు. సమావేశంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీవైపీఎం జి.శ్రీహరి పాల్గొన్నారు.

## జేకే ఉపరితలగనిలో ఉద్యోగులకు భద్రతపై అవగాహన



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే - 5 ఉపరితలగనిలో గురువారం భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీఎం ఎం.షాలేమురాజు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పని ప్రదేశ్యాలలో అప్రమత్తంగా ఉంటూ తమకు కేటాయించిన పనులను భద్రతతో చేయాలని, రక్షణ పరికరాలు ధరించాలని, నూతన ప్రాజెక్టు పనులు చకచక జరుగుతున్నాయని తెలిపారు. జూన్ ఐదున సింగరేణి పాఠశాల మైదానంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సింగరేణి సంస్థ యాజమాన్యం నిర్వహిస్తున్న సింగరేని సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఉద్యోగులు, కుటుంబ సభ్యులు హాజరవ్వాలని జీఎం సూచించారు. కార్యక్రమంలో రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, మేనేజర్ పి.పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, రక్షణాధికారి శివప్రసాద్, డీవైపీఎం జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథం, సంజీవరావులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో మున్సిపల్ కార్మికుల ధర్నా



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

ఇల్లెందు మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రాధాకృష్ణపై మున్సిపల్ కౌన్సిలర్ భర్త దాడి చేశారని ఆరోపిస్తూ గురువారం మున్సిపల్ వర్కర్లు విధులు బహిష్కరించారు. వేకువ జామునే విధులకు వెళ్లాల్సిన కార్మికులు శానిటరీ ఇన్స్‌స్పెక్టర్‌కు వార్డు కౌన్సిలర్ భర్త యలమందల వాసు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు విధులు బహిష్కరించి ధర్నా చేశారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు జోక్యంతో కౌన్సిలర్ భర్త శానిటరీ ఇన్స్‌స్పెక్టర్‌కు క్షమాపణ చెప్పడంతో సమస్య సద్దు మనిగింది.

# బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో గురువారం శ్రీశ్రీశ్రీ శీతలాంబాదేవి(బొడ్రాయి), శ్రీ గంగానమ్మ తల్లి, పోతురాజుల, జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠా వేడుకలు భక్తజన సందోహం మధ్య



వైభవోపేతంగా జరిగాయి. కాగా ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని స్వామివార్లను దర్శించుకొని పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని



పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే:**

ప్రతిష్ఠా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల గుమ్మడవల్లిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అక్కడే గల డబుల్‌బెడ్‌రూమ్ గృహాల్లో ఉంటున్న వారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సిసి రోడ్డు కావాలని కోరడంతో తప్పకుండా ఏర్పాటు చేస్తానని అన్నారు. గుమ్మడవల్లి పెదవాగు ప్రాజెక్టు వద్ద రూ.1.10కోట్లతో జరుగుతున్న గేటు పనులను



ఎమ్మెల్యే పరిశీలించి అధికారులతో మాట్లాడారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మైనార్టీ కళాశాలలో పోస్టుల భర్తీకి ఆహ్వానం

అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో గల మైనార్టీ బాలికల కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె లిల్లీ సుజన్ సారా గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో పురుషుల సెక్యూరిటీ గార్డు(ఎస్‌జి-3), ఉర్దూ జూనియర్ లెక్చరర్ మహిళ అభ్యర్థి పోస్టులను భర్తీ చేయుటకు గాను ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈనెల 2 నుండి 6వ తేదీ లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని వివరాలకు 7207998965 నెంబర్‌లకు సంప్రదించాలని కోరారు.



## నేడు సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించనున్న మెచ్చా





అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించనున్నారు. ఎన్నో సంవత్సరాల కలను ఎమ్మెల్యే మెచ్చా సాకారం చేయనున్నారు. ఉదయం 9గంటలకు రింగ్ రోడ్ సెంటర్‌లో కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ కోరారు.

**ముస్తాబైన రింగ్‌రోడ్ సెంటర్:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్ ముస్తాబైంది. అధికారులు రింగ్‌రోడ్ సెంటర్‌ను విద్యుత్ దీపాలతో అలంకరించారు. 20 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలకు గాను అధికార యంత్రాంగం తగు ఏర్పాట్లు చేసింది.

# మతం పేరిట ఆదివాసీలను విభజిస్తే సహించం





**మణిపూర్‌లో జరుగుతున్న మరణ హోమంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నివారించాలి...**

కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఆదివాసీ తెగలను విభజించాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. దానికి నిదర్శనం మణిపూర్‌లో జరుగుతున్న మరణహోమం అని దానిని నివారించాల్సిన కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల మధ్య విభజన తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే మతం పేరిట చిచ్చు రేపుతున్నారని ఆరోపించారు. కుట్రలను సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా 3వ, మహాసభలు కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో వజ్జా రామారావు, కిన్నెర రామచంద్రయ్య, రమణల అధ్యక్షతన గురువారం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా సంఘం జెండాను సీనియర్ ఆదివాసీ నాయకులు బండ్ల జోగయ్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.... ఆదివాసీలను అణిచివేయాలనే దృఢ సంకల్పంతో బీజేపీ, ఆర్ ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని నీరుగారుస్తూ దానిని అమలు చేయకుండా అడవిపై ఆదివాసీలకు హక్కు కల్పించకుండా కార్పొరేట్ కంపెనీలకు అడవి సంపదను కట్టబెట్టడం కోసం అడవి సంరక్షణ నియమావళిని తీసుకువస్తుందని దానికి అడ్డుగా ఉన్న పీసా చట్టాన్ని కూడా రద్దు చేయడానికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఆదివాసీలు సాంస్కృతికంగా, రాజకీయంగా, సామాజికంగా అణచి వేయపడుతున్నారని సాంస్కృతి పరమైన దాడి చేస్తూ హిందూ భావజాలాన్ని ఆదివాసులపై రుద్దుతున్నారని అన్నారు. ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం 12లక్షల ఎకరాలకు పైగా హక్కు కల్పించాల్సి ఉండగా కేవలం 4లక్షలకు మాత్రమే హక్కు కల్పిస్తామని ప్రకటించడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టడంలో భాగంగా మతం మారిన ఆదివాసుల పైన బుల్లెట్ల వర్షం కురిపిస్తామని ఒక ప్రజా ప్రతినిధి అనడని సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన ప్రజాప్రతినిధులు ఇలాంటి విద్వేషాలు రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇవ్వడం సరికాదని అన్నారు. ఓట్ల కోసం రాజకీయ లబ్ధి కోసం ఆదివాసీలను వాడుకుంటున్నారని ఆదివాసీలు చైతన్యవంతంగా ఉండి జాతి ఆస్తిత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పోడు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న సాగుదారులు అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ మహాసభలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు వజ్జా సురేష్, గౌరి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వజ్జా రామారావు, దుగ్గి కృష్ణ, దుగ్గి పాపారాణి, దబగట్ల నర్సింహారావు, కంకటి పుల్లయ్య, కురసం శ్రీనివాస్, బొడ్డు సతీష్, ఎల్లబోయిన రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలపై మండల స్థాయి సమీక్ష



దమ్మపేట, జూన్ 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రం దమ్మపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ గురించి వివరించారు. అధికారులు, ప్రజలను విస్తృతంగా భాగస్వాములు చేస్తూ ఘనంగా జూన్ 2 వ తేదీ నుండి 22వ తేదీ వరకూ అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహించాలని ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ నాగేశ్వరావు, రావు జోగేశ్వరావు, దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, తహశీల్దార్ స్వామి, ఎఓ చంద్రశేఖర్ రెడ్డి, పశువైద్యాధికారి మన్యం రమేష్, ఎంఈఓ కీసరి లక్ష్మి, సిడిపిఓ జ్యోతి, ఎంపిఓ రామారావు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో రైతు బంధు సమితి సభ్యులు విధిగా హాజరుకావాలి

దమ్మపేట ఏజెన్సీ, జూన్ 1, ప్రభాతవార్త: నేటి నుండి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రధానంగా రైతులకు సంబంధించిన కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని జిల్లా రైతు బంధు అధ్యక్షులు రావు జోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ తేదీన 67 రైతు వేదికలలో జరిగే రైతు దినోత్సవ ఉత్సవాలలో పాల్గొని కర్షకులతో సహపంతి భోజనాలు చేయాలన్నారు. 7వ తేదీన తాగునీటి దినోత్సవంలో జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులు పాలేరు, వైరా, లంకా సాగర్ కట్టలపై సభలు నిర్వహించిన అనంతరం భోజనాలు చేయాలని తెలిపారు. 8వ తేదీన జరిగే చెరువు కట్టల పండుగలో చెరువు కట్టలపై సాంస్కృతిక హేళ, భోజన కార్యక్రమాలలో పాల్గొని దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.



## శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట ఏజెన్సీ, జూన్ 1, ప్రభాతవార్త: దమ్మపేటకు చెందిన ఫోటో గ్రాఫర్ నల్లగట్ల సత్యం బాబు, అంజలి దంపతుల కుమార్తె జ్యోష్ణ నిశ్చితార్థ వేడుకలకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం దమ్మపేట మండలంలో జరిగిన పలు గ్రామాలలో జరిగిన శుభ కార్యక్రమాలలో మెచ్చా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ధార మల్లిఖార్జునరావు, ఉప సర్పంచ్ ధార యుగేందర్, దమ్మపేట బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టిబాబు, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంఎల్‌ఏ

**కారేపల్లి, జూన్ 1, ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో గురువారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించి బాదిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసారు. పాటిమీద గుంపులో చందావతి మహేష్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బాజుమల్లాయిగూడెంలో మద్దెల హరీష్ కుమారుడి అన్నప్రాసనకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా బిఆర్ఎస్ కార్యకర్త





ముత్తినేని సైందుకు వెన్నుపూస ఆపరేషన్ కావడంతో ఆ కుటుంబాన్ని, చీమలపాడులో జరిగిన గ్యాస్ ఘటనలో గాయాలపాలైన అరుణను పరామర్శించి ఆరోగ్య పరిస్తితిని అడిగి తెలుసుకున్నారు. బోటితండాలో అఖిల నరేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, రైతుబంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేంర్, సర్పంచ్ ధర్మసోతు మౌనిక. ఉపసర్పంచ్ రవీందర్, పాటి రాంబాబు, చందయ్య, గౌసుద్దీన్, సత్యనారాయణ,స్వామి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే

**వైరా,జూన్01,ప్రభాతవార్త:**

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి అధ్యక్షతన జరిగిన వైరా నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే రాములునాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర సాధకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో జూన్2వ తేదీ నుంచి జూన్21వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుటకు అందుకు సంబంధితచిన విధి విధానాలు దిశా నిర్దేశించారు. తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలోఏ విధంగా ముందుకు వెళుతుందో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి



గర్వకారణంగా నిలిచిందో ప్రతి ఒక్క అంశాన్ని ప్రజల్లోకి తీసుకొని పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, మున్సిపాల్ వైస్ చైర్మన్, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

### ఎల్‌డిఎం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వరరావు,గోపాల్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాల

**కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

ఇక కేంద్ర,రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వరరావు,తెలంగాణ రాష్ట్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, జడ్పీటీసీ సభ్యులు బానోతు వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్ అన్నారు.ఇల్లందు ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గ ఎల్‌డీఎం (లీడర్షిప్ డెవలప్‌మెంట్ మిషన్స్) సమావేశం కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు.సమావేశంలో వారు మాట్లాడుతూ....ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో గ్రామస్దాయిలో చురుకైన పార్టీ పట్ల అంకితభావమైన నాయకులను తయారు చేసే ముఖ్య ఉద్దేశమే ఈ ఎల్‌డీఎం ముఖ్య ఉద్దేశం అన్నారు.త్వరలోనే నియోజకవర్గంలో అన్ని మండలాలు, టౌన్ మండల కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలు, గ్రామస్దాయి



గ్రామ శాఖలు, కమిటీలను చురుకైన కార్యకర్తలు ద్వారా ఎన్నిక చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయ దుందుభి మోగించాలని సమావేశంలో పాల్గొన్న నాయకులకు దశ నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బయ్యారం, గార్ల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్, టేకులపల్లి మండలాల అధ్యక్షులు కంబాల ముసలయ్య, ధనియాకుల రామారావు, పులి సైదులు, దొడ్ల డానియేల్, దేవా నాయక్, ఇల్లందు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్యా రాచంద్రనాయక్, డాక్టర్ జి.రవి, చీమల వెంకటేశ్వర్లు, దళిసింగ్ నాయక్, విజయలక్ష్మి,అరెం పాపారావు, ఎ బ్లాక్ అధ్యక్షులు జలీల్, బి బ్లాక్ అధ్యక్షులు స్రామాట్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, సర్పంచ్‌లు కిన్నెర నాగయ్య, మాలోత్ రామచంద్రనాయక్,నల్లమోతు వెంకటనర్సయ్య, ఇల్లందు నియోజకవర్గ అన్ని మండలాల ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఇండ్ల స్దలాలు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలి...

**కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:** పింజరమడుగు, కొమ్మినేపల్లి, ఊట్కూరు పంచాయితీలలో ఎటువంటి ఇండ్ల స్దలం లేని నిరుపేదలు ఇండ్ల స్దలం కొరకు ధరఖాస్తు చేసుకోవాలని తహాశీల్దార్ కోట రవికుమార్ గురువారం కోరారు.సాయంత్రం 5గంటల్లోగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తులను తహాశీల్దార్ కార్యాలయంలో కానీ, గిర్దవర్లకు గాని, వీఆర్ఏలకు గాని అందజేయాలని కోరారు.ఈ మేరకు ఆయా పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో ప్రచారం కూడా నిర్వహించారు




### బాధితురాలికి ఎంపి నామా ద్వారా ఎల్‌ఓసి అందజేత



**కారేపల్లి, జూన్ 1, ప్రభాతవార్త**

సింగరేణి మండల పరిధిలోని విశ్వనాధపల్లి పంచాయతీ రామలింగాపురంకు చెందిన ఎం ఉమా అనారోగ్యానికి గురైంది. వైద్య ఖర్చులకు ఆర్ధికంగా ఇబ్బంది కలగడంతో బిఆర్‌ఎస్ నేతలకు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు, బానోతు కుమార్, దేగల ఉపేందర్‌లు ఎంపి నామా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపి తక్షణ వైద్యం కోసం లక్ష రూపాయలకు ఎల్‌ఓసిని గురువారం అందజేసారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగును ప్రారంభించిన సర్పంచ్



**కారేపల్లి, జూన్ 1, ప్రభాతవార్త**

సింగరేణి మండలం ఎర్రబోడు ప్రభుత్వ పాఠశాలలో గురువాంర కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ  కురసం సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసంమైనవారికి జిల్లా కేంద్రంలో వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా కళ్లజోళ్లను అందజేయడంతో పాటు మందులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య, పిహెచ్‌సి సూపర్వేజర్ సూర్య, సురేష్‌కుమార , పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఎఎన్‌ఎం కల్పన, ఆశా వర్కర్లు సావిత్రి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కారేపల్లి, జూన్ 1, ప్రభాతవార్త**



వ్ర ం రో వి ా త్ ం ల సమస్యలను అర్దం చేసుకుని వేతనాలను పెంచిన ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి గురువారం విశ్వేశ్వర, విఘ్నేశ్వర కమిటి అధ్యక్షులు గుండు రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సదన్ ద్వారా నిరుపేద కుటుంబాలకు చేయూత నివ్వడంతో పాటు ధూపదీప నైవేద్యాలకు వేతనాలను పది వేలు చేసారని అన్నారు. అదేవిధంగా పించన్ వయస్సును 75 నుండి 61కు తగ్గించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ రావడానికి సోనియమ్మ పుణ్యమే

## విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత డా. మట్టా

*సత్తుపల్లి, జూన్ 1, (ప్రభాతవార్త):*

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి నాడు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుణ్యమేనని కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న డా. మట్టాదయానంద్ ఆయన స్వగృహంలో తొలిసారిగా గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరబోతుందని తెలిసి ఉండి మనందరి పోరాటాలు ఫలితంగా సోనియమ్మ ధైర్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిందని తెలంగాణ రావడానికి సోనియమ్మే కారణమని ఈ సం దర్భంగా ఆయన గుర్తు చేశారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఏఐసిసి నాయకురాలు సోనియా గాంధీ ఫ్లెక్సీకి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించ తలపెట్టామని తెలిపారు. గతంలో



తాను బీఆర్ఎస్‌లో చేరిన తరువాత జరిగిన అవమానాలను విలేకరులతో పంచుకున్నారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి గతంలో బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ బీఆర్ఎస్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామని, వైఎస్ఆర్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన ఎవరికీ ఏ ఒక్క పధవులు ఇవ్వలేదని ఆవేధన వ్యక్తం చేశారు. 2018 లో జరిగిన ఎన్నికలలో టికెట్టు కోసం భంగపడ్డానని, అయినప్పటికీ ఎమ్మెల్సీ స్థానాన్ని మరియు కార్పొరేషన్ పధవులను ఇస్తామని చెప్పి ఎలాంటి పధవులు ఇవ్వలేదని గుర్తు చేశారు. అలాగే పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఎంపీ సీటు ఇవ్వలేదని, తరువాత రాజ్య సభ ఇస్తామని చెప్పి అది కూడా ఇవ్వలేదని మమ్ముల్ని పార్టీ కోసం వాడుకున్నారే తప్ప మాకు ఎలాంటి పధవులు ఇవ్వలేదని ఈ సందర్భంగా దయానంద్ పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి బీఆర్ఎస్ పార్టీకి ఉపయోగ పడిన శ్రీనివాసరెడ్డి బయటకు వచ్చినందుకు ఆయనను సస్పెండ్ చే యడం జరిగిందని, తమకు బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానాలు ఇవ్వనందుకే తాము పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ బలంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్‌ను కలుపుకొని రానున్న రోజుల్లో కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, సత్తుపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు జి. చెన్నారావులు, డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం విశేషమని, ఆయన తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీలో పని చేశారని, తల్లి మట్టా ఆరోగ్యం ఎంపిపీగా ఐదేళ్లు సేవలంచారని, మాతృ సంస్థ అయిన కాంగ్రెస్‌లో చేరినందుకు డాక్టర్ మట్టా దయానంద్‌ను, ఆయన సతీమణి రాగమయిని పూర్తిగా స్వాగతిస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## రామాలయ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



*పెనుబల్లి, జూన్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గణేష్‌పాడు గ్రామంలో గురువారం నిర్వహించిన రామాలయ ప్రతిష్ఠా మహోత్సవంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గోదా రాములు ఎమ్మెల్యే సండ్రను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంట టీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, సర్పంచ్ గోదా చెన్నారావు, నాయకులు లగడపాటి శ్రీనివాసరావు, చింతలపూడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దోబి ఘాట్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సండ్ర

## రాష్ట్రంలో సత్తుపల్లిలో మోడ్రన్ దోబి ఘాట్ ఏర్పాటు

*సత్తుపల్లి, జూన్ 1, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి పట్టణంలోని వేంసూరు రోడ్డులో ఉన్న దోబి ఘాట్ ఆవణలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి మెడ్రన్ దోబి ఘాట్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ కాలనీ సమీపంలో రూ. 2 కోట్ల 75. లక్షలతో నిర్మించబోతున్న మోడ్రన్ దోబి ఘాట్ మరియు మినీ పంక్షన్ హాలు రాష్ట్రంలోనే అత్యంత సుందరంగా అధునాతన టెక్నాలజీతో నిర్మించతలపెట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అన్ని కులాల వారికి సముచిత స్థానం కల్పిస్తూ, బీసీలకు, ఎస్టీలకు, ఎస్సీలకు, మైనార్టీలకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు మంజూరు చేయించామని, అలాగే రజకులకు కూడా న్యాయం చేయాలని రూ. 2 కోట్ల 75 లక్షలు మంజూరు చేయించి మోడ్రన్ దోబి ఘాట్ , మినీ పంక్షన్ హాలును కూడా



నిర్మించ తలపెట్టామని ఆయన తెలిపారు. అదే విదంగా ముస్లింలకు షాదీఖానా, కమ్యూనిటీ హాలు, మరి కొన్ని సీసీ రోడ్లు ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయని, వీటిని ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ద్వారా త్వరలో ప్రారంభించనున్నామని అన్నారు. పట్టణంలో 100 పడకల ఆస్పత్రిని రూ. 34 కోట్లతో నిర్మించామని, ఇది కూడా ప్రారంభానికి సిద్దంగా ఉందని, రాజీవ్‌నగర్ కాలనీలో పట్టణ దవాఖాణాలు ప్రారంభించామని, ఇంకా కొన్ని పల్లె దవాఖాణాలను ఏర్పాటు చేసుకోనున్నామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత సత్తుపల్లి పట్టణం బాగా అభివృద్ధి చెంది రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. పట్టణం మొత్తం సీసీ రోడ్లు, బీటీ రోడ్లను పూర్తి చేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీచైర్మన్ వనమా వాసు, కమిషనర్ కె. సుజాత, కౌన్సిలర్‌లు షేక్ . చాంద్‌పాషా, మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలి, నడ్డి ఆనందరావు, పెద్ది రెడ్డి పురుషోత్తం, కృష్ణయ్య, రజక సంఘం నాయకులు రాము, చింతల సత్యనారాయణ, ఎన్. శ్రీనివాసరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో క్రైస్తవులపై హింస అంతరించాలని క్రొవొత్తుల ర్యాలి



*కల్లూరు, జూన్ 01, ప్రభాతవార్త*

మణిపూర్ రాష్ట్రంలో దేవాలయాలు ధ్వంసం, క్రైస్తవులపై దాడులు, హింసను ఖండిస్తూ కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో కథోలిక క్రైస్తవులు గురువారం రాత్రి పురవీధులలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మత గురువులు జోజిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దాడులు, హింసకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఆ రాష్ట్రంలో శాంతి సమాధానం కలగాలని కోరుతూ, మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసను దాడులకు పాల్పడుతున్న వారిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, ప్రధాని నరేంద్ర మోడిలు వారిపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు వేము రాంబాబు, సర్వేశ్వరరావు, సునీత, సంఘ పెద్దలు మరియదాసు, శ్రీను, కోటయ్య, దళ సభ్యులు, యువతీ యువకులు, సంఘ సభ్యులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో బిజేపి ఎంపి బ్రిజ్ భూషణ్ దిష్టిబొమ్మ దహనం

*తల్లాడ, జూన్ 01, ప్రభాతవార్త*

సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజేపి ఎంపి బ్రిజ భూషణ్‌షింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తల్లాడలోని బాట్లింగ్ యూనిట్ వద్ద బ్రిజ్ భూషణ్‌సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న బిజేపి ఎంపిను కఠినంగా శిక్షించాలని భారత రెజ్లింగ్ క్రీడాకారులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా ప్రజాస్వామ్యా యుతంగా ఉద్యమిస్తున్నా కానీ ప్రధాని మోడి, క్రీడా శాఖామంత్రి స్పందిం చకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ఎంపిను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తల్లాడ మండల కార్యవర్గ



సభ్యులు నల్లమోతు మోహన్‌రావు, ఐఎఫ్‌టియూ జిల్లా ఉపా ధ్యక్షులు డి. శ్రీనివాసరావు, కార్మి కులు జి. కృష్ణ, జి. వెంకటేష్, సిహెచ్. సత్యనారాయణ, రామా రావు, రాములు, వెంకన్న, నరసారావు, రాంబాబు, రామ్మూర్తి, పుల్లయ్య, శ్రీను, వేదాద్రి పాల్గొన్నారు.

## ఇంటి నివేశన పట్టాల కోసం దరఖాస్తులు సమర్పించండి

*తల్లాడ, జూన్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో సర్వే నెం. 257లోని య. 0.38 కుంటలు, పినపాక గ్రామంలో సర్వే నెం. 538, 539లోని య. 0.20 కుంటలు, కలకొడిమ గ్రామంలో సర్వే నెం. 177, 188, 192, 193లోని య. 1.20 కుంటలు, కుర్నవల్లి గ్రామంలో సర్వే నెం. 103, 212, 230లోని య. 0.30 కుంటలు, కొడవటిమ్మె గ్రామంలోని గ్రామకంఠం భూమి య. 1.00 భూమికి ఇంటి నివేశన స్థలం పట్టాలు ఇవ్వనున్నట్లు డిప్యూటి తహాశీల్దార్ ఏ. వనజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత గ్రామ పంచాయితీకి చెందిన అర్హులైన వారు తమ తమ గ్రామపంచాయితీ కార్యాలయం నందు రెవెన్యూ సిబ్బందికి దరఖాస్తులను సమర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## నేడు శ్రీ షిర్డీ సాయి ఆలయంలో 13వ వార్షికోత్సవ వేడుకలు

*సత్తుపల్లి, జూన్ 1, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి పట్టణ శివారులో జేవీఆర్ పార్కు ఎదురుగా యున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం నిర్మించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఈ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరపడానికి ఆలయ కమిటీ ఆధ్యరంలో కమిటీ అధ్యక్షులు అడప సాయి కృష్ణ ప్రసాద్, కార్యదర్శి కంభంపాటి నాగేశ్వరరావు, కోశాధికారి నడిపల్లి రామారావు, సహాయ కార్యదర్శులు దోసపాటి రాజాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. 13వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా దేవాలయ కమిటీ వారితో పాటు కార్యవర్గం గౌరవ అధ్యక్షులు వి. జానకి రామయ్య, అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ, ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి సాంబశివరావు (శివ), కోశాధికారి గుండు ఉమా మహేశ్వరరావు, సహాయ కోశాధికారి బెజవాడ శ్రీనివాసరావు తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం 5. 15 ని. కాగడ హారతితో ప్రారంభమైన బాబావారికి అభిషేకాలు, ఆవులుపాలు, పంచామృతాలు, పండ్ల రసాలతో భక్తుల గోత్ర నామాలతో ప్రారంభమవు తాయి. మధ్యాహ్నం భక్తులకు మహాఅన్నదాన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# విశాల భారత్ సాధనే ప్రధాని నరేంద్రమోడి లక్ష్యం

## -జమ్ము,కాశ్మీర్ ఉపముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్ వెల్లడి

*నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:*





విశాల భారత్ సాధనే ప్రధానమంత్రి నరేంద్రమోడి లక్ష్యమని జమ్ము,కాశ్మీర్ ఉపముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్ వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిదేళ్ళ పాలనలో చరిత్ర సృష్టించిందని ఆయన చెప్పారు. సూర్యాపేట, ఖమ్మం జిల్లాల సరిహద్దులలోని పైనంపల్లి గ్రామం వద్ద గురువారం బిజెపి జాతీయ నాయకుడు, జమ్ము,కాశ్మీర్ ఉపముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్‌కు బిజేపి జిల్లా, మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఉపముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్‌కు వారు శాలువాలు కప్పి సన్మానించారు. ఆతర్వాత కోదాడ టూ ఖమ్మం నేషనల్ హైవే పనులను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. కొంత సేపు ఆయన జేపిబి వాహనాన్ని ఎక్కి నడిపించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో జమ్ము,కాశ్మీర్ ఉపముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్

మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలోని బిజేపి పార్టీ ధ్యేయమని ఆయన చెప్పారు. రూ.12 వేల కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న కోదాడ టూ ఖమ్మం నేషనల్ హైవే పనులు 60శాతం పూర్తి అయ్యాయని ఆయన చెప్పారు. మరొక 13 నెలలో పూర్తి స్దాయిలో నేషనల్ హైవే పనులు పూర్తి కానున్నాయని ఆయన చెప్పారు. కాంగ్రేస్, కేసిఆర్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆయన

అన్నారు. దేశంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందంటే అది కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం వల్లనేనని ఆయన చెప్పారు. అమర్నాధ్, కాశ్మీర్ లాంటి తీర్ధయాత్రల అభివృద్ధికి నాంది పలికింది ప్రధానమంత్రి నరేంద్రమోడినేనని ఆయన అన్నారు. చైనాతో యుద్ధం చేసాము, కరోనా సమయంలో దేశ ప్రజలను కాపాడింది ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వమేనన్నారు. రైతులకు ఇచ్చిన మాటను ప్రధాని నరేంద్రమోడి నిలబెట్టుకున్నారని ఆయన

చెప్పారు. రైతులు పండించిన పంటను అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్ముకునే వెసులుబాటు కల్పించింది కేంద్ర ప్రభుత్వమేనని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిజేపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకరరెడ్డి, ఉప్పల శారద, బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేవైఎమ్ జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మోహినుద్దీన్, బిజేపి జిల్లా, మండల నాయకులు కోటి హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, భవనాసి దుర్గారావు, మర్రి శివ, మన్నె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## సిహెచ్‌వోగా దుర్గ బాధ్యతలు

*నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సిహెచ్‌వో) గా చావా దుర్గ పదోన్నతితో ఇక్కడి హస్పిటల్‌లోనే తిరిగిగురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడి పిహెచ్‌సి నందు చావా దుర్గ పిహెచ్‌ఎన్‌గా గత ఏడేళ్ళుగా వైద్య సేవలను అందిస్తోన్నారు. పిహెచ్‌ఎన్‌గా వైద్య సేవలను అందిస్తోన్న చావా దుర్గ ఇక్కడి పిహెచ్‌సిలోనే సిహెచ్‌వోగా పదోన్నతి పొందడం విశేషం, కాగ, స్దానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వద్ద నుంచి సిహెచ్‌వోగా చావా దుర్గ పదవీ బాధ్యతలను స్వీకరించారు. సిహెచ్‌వోగా చావా దుర్గ పదోన్నతితో బాధ్యతలు చేపట్టడం పట్ల నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది హర్షం ప్రకటిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

## పీపుల్స్ మార్చ్ ముగింపు సభను విజయవంతం చేయండి...



*ముదిగొండ, జూన్ 1, ప్రభాతవార్త :*

మండలంలోని అన్ని గ్రామాలలో హాత్ సే జోడో యాత్రని, సీఎల్పీ నేత మధిర నియోజవకర్గ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ యాత్ర ముగింపు సభను జయప్రదం చేయడం కోసం బుధవారం ముదిగొండ మండల అధ్యక్ష/డు కొమ్మినేని రమేష్‌బాబు అధ్యక్షతన మండల స్దాయి కమిటీ సమావేశం జరిగిందని ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కందిమల్ల వీరబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 5న సాయంత్రం 4:30నిమిషాలకు ఎడవల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి వారి దేవాలయంలో నందిని భట్టి విక్రమార్క చేతుల మీదుగా పూజా కార్యక్రమం చేసి ముగింపు సభను విజయవంతం చేయడానికి కార్యకర్తలు, నాయకులుతో కలిసి భారీ ర్యాలీతో వెళ్తారని మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చాలి



*మరిపెడ, జూన్1, ప్రభాతవార్త*

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పతకాలు గడపగడపకు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటికేంద్రంలోని ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర అవరణత దశాబ్ధి ఉత్సవాలపై డోర్నకల్ నియోజకవర్గస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంఓఏమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. రైతుల పక్షపాతిగా రైతులకు రైతుబంధు, రైతుభీమా, రైతువేదికలు, రైతుకల్లాలు, 24గంటల ఉచిత విద్యుత్ లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పథకాలే కేసీఆర్‌ను మరల గద్దెనెక్కిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గుడిపూడి నవీన్‌రావు, ఎ్ మచ్చ శ్రీనివాస్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, సిందూరకుమారి, కుడితి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన ప్రభుత్వ కార్యాలయాలు

### - విద్యుత్ దీపాల వెలుగులో కార్యాలయాలు

*నేరేడుచర్లటౌన్ జూన్ 1 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 2నుండి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్స వాలకు అధికారులు, సిబ బ్బంది నేరేడుచర్లలోని ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబుచేశారు. స్థానిక మండల రెవిన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కారా ్యలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కార్యాలయాల ముందు తెలంగాణ సాంస్కృతి స ంప్రదాయాలకు అనుగుణంగా ముగ్గులు వేశారు. విద్యుత్ దీపాల అలంకరణతో కార్యా లయాలన్నీ వెలిగిపోతున్నాయి. ఈనెల 2న శుక్రవారం ఉదయం 8గంటలలోపు జెండా ఎగురవేయడానికి అన్నిప్రభ్వుత్వ కారా ్యలయాలు, గ్రామపంచాయితీలు, ఆయా శాఖల అధికారులు అన్ని ఏరా ్పట్లు పూర్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో మండల ప్రజలంతా పాల్గొనాలి

### - ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్

*మేళ్ళచెరువు జూన్ 1 ప్రభాతవార్త*



స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ కార్యక్రమాలలో మండల ప్రజలంతా పాల్గొనాలని, రా ష్ట్ర అవతరణ ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలనికోరారు. 2వ తేది శుక్రవారం ఉదయం అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, గ్రామపంచాయితీకార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరి ంచాలని కోరారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల ఉద్యోగులు 21 రోజులు జరిగే ఉత్సవాలలో ప్రత్యేక శ్రద్ధతో పాల్గొని ప్రజలందరినీపాల్గొనే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఏపివో వీరయ్య, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఉదయలక్ష్మి మృతి బాధాకరం

*కోదాడ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త*



కోదాడ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ మాతృమూర్తి ఉదయలక్ష్మి మృతి భాదా కరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆమె పార్ధీవదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, కోట మధు, యాతాకుల మధుబాబు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, చల్లా ప్రకాష్, పందిరి సత్యనారాయణ, ప్రతాప్‌రెడ్డి, విద్యార్ధి సంఘ నాయకుడు వంశీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ వైద్యం పట్టణాల్లో ఏర్పాటు చేయడం అభినందనీయం

*కోదాడ రూరల్, జూన్ 1 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ తిరుమల హాస్పిటల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన యురాలజిస్టు సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కిడ్నీ జబ్బులతో పాటు అనేక వ్యాధులతో భాదపడుతున్న వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఎలాంటి ఆపరేషన్ ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నందుకు డాక్టర్ ప్రమీలా శ్రీపతిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఆకస్మికంగా వచ్చే జబ్బులతో అర్ధరాత్రి, అపరాత్రి సమయంలో హాస్పిటల్‌కు వస్తే కాదనకుండా వైద్యం అందిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నందుకు వారిని అభినందించారు. నిర్వాహకులు డాక్టర్ ప్రమీలా శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా తలసేమియా డయాలసిస్, కిడ్నీ డయాలసిస్, ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. కిషోర్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, కె. సందీప్, లక్ష్మి పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**కొత్తగూడెం, జూన్ 1 – ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి రెండేళ్ల పూర్తి అయిన సందర్భంగా అధికారులు శుబాకాంక్షలు తెలిపారు. రెండేళ్ల సేవా కాలం పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా డీఆర్వో అశోక్ చక్రవర్తి, కలెక్టరేట్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో గన్యా, సురేష్, శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, అనంత రామకృష్ణలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మహాజన సంపర్క అభియాన్

**- పాల్గొన్న జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం నిర్మల్‌కుమార్‌సింగ్**



**కొత్తగూడెం, జూన్ 1 – ప్రభాతవార్త:**
దేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టి 9 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారతీయ జనతాపార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన మహాజన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని మార్వాడీ సత్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన డిప్యూటీ సీఎం డాక్టర్ నిర్మల్‌కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొమ్మిదేళ్లలో బీజేపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, మాజీ అద్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, కిసాన్ మోర్చా నుంచి కోనేరు నాగేశ్వరరావు, ల్మోణ్ అగర్వాల్, నరేంద్రబాబు, మస్కా శ్రీనివాస్‌రెడ్డి, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, పైడిపాటి రవీందర్, రాములు, వెంకట నర్సయ్య, రమణ, పిల్లి రాజేశ్వరరావులు పాల్గొన్నారు.



## మే నెలలో 114 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాలి



**- విలేకరుల సమావేశంలో ఏరియా జీఎం**

**కొత్తగూడెం, జూన్ 1 – ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా 2023–24 ఆర్థిక సంవత్సరం మే నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 10.14 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.53 లక్షల టన్నుల ఉత్పత్తి చేసి 114 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదే విధంగా 2023–24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మే వరకు 20.27 లక్షల టన్నులకు గాను 22.90 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113 శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించామని, మార్చి నెలలో రోడ్డు, రైల్ ద్వారా 13.50 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, అదే విధంగా 2023–24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మే వరకు 22.90 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, డీజీఎం యోహాన్, పీవో వీకేవోసీ శ్రీరమేష్, బి.రవీందర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తావుర్యా నాయక్, ఎస్ఎస్‌వో రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు లేని చోట ఉపాధ్యాయలను నియమించి ఉత్సవాలు జరిగేలా చూడాలి



**-తల్లిదండ్రులతో గిరిజన విద్యాలయాల్లో గిరిజన సంబరాలు నిర్వహించాలి**
**-పాఠశాలల్లో మౌలిక వసతులు అన్ని సమకూరాలి**
**-ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలల్లో ముఖ్యంగా జిపిఎస్ స్కూల్‌లలో ఉపాధ్యాయులులేని చోట ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయులను నియమించి దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూడాలని సహాయ ప్రాజెక్టు అధికారి, జనరల్ ఇన్చార్జి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ సంబంధిత ఏటీడీఓలకు ఆదేశించారు. గురువారం డిడి ట్రైబల్ వెల్ఫేర్ చాంబర్‌లో ఏసీఎంఓ, ఏటీడీఓలతో దశాబ్ది ఉత్సవాల నిర్వహణ, పాఠశాలలు ప్రారంభమవుతున్నందున నిర్వహించవలసి సదుపాయాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించడానికి ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ క్రిస్టిన జెడ్ చాంగ్తు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చినందున అలాగే ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రూ ప్రత్యేక బాధ్యత తీసుకున్నందున పాఠశాలల ప్రారంభం రోజునే పిల్లలు, వారి తల్లిదండ్రులతో గిరిజన విద్యాలయాల్లో గిరిజన సంబరాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం రోజునే అన్ని రకాల వసతి సౌకర్యాలు ఉన్నవి, లేనిది సంబంధిత ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని సమకూర్చాలని, పాఠశాలల సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా ఏమైనా రిపేర్లు గానీ కావలసిన సామాగ్రి గాని అవసరం ఉంటే వెంటనే ఏటిడిఓల ద్వారా పై అధికారులకు నివేదించాలని అన్నారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంటే పీఓ దృష్టికి తీసుకుపోయి ఉపాధ్యాయులను నియమిస్తామని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయాలని ఏసీఎంఓకు ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కరెంటు మంచినీటి సౌకర్యం, పాఠశాలల్లో మౌలిక వసతులు అన్ని సమకూరాలని, విద్యార్థులకు నోట్ బుక్స, టెక్స్టబుక్స్ అన్ని అందజేయాలని, ఆశ్రమ పాఠశాలలో ఆహారానికి సంబంధించిన సామాగ్రి వివరాలు ఎంతవరకు అవసరం ఉన్నదో జాబితా తయారు చేసి జిసిసి వారికి అందించాలని, జిసిసి వారు సరఫరా చేసే సామాగ్రి నాణ్యమైన వస్తువులనే సం బంధిత హెచ్ఎంలు వార్డెన్‌లు పరిశీలించి తీసుకోవాలని అన్నారు. గిరిజన విద్యాలయాల్లో గిరిజన సంబరాలు మాత్రం చాలా ఘనంగా నిర్వహించాలని ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా పిల్లల యొక్క తల్లిదండ్రులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించి వేడుకను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, భద్రాచలం ఏటిడిఓ నర్సింగరావు, ఇల్లందు ఏటీడీఓ రూపా దేవి, దమ్మపేట ఏటీడీఓ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలను మామిడి తోరణాలు, విద్యుత్‌దీపాలతో అలంకరించాలి

**- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, జూన్ 1 – ప్రభాతవార్త:**



ప్రతీ రైతు మామిడి తోరణాలు, సిరీస్ లైట్లు, పూలతో పండుగ వాతావరణం ఉట్టిపడేలా ముస్తాబు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జరగనున్న రాష్ట్ర అవతరణ వేడుకలు, 3వ తేదీన జరిగే తెలంగాణ రైతు దినోత్సవ ఉత్సవాలు ఏర్పాట్ల తదితర కార్యక్రమాలు నిర్వహణపై అన్ని శాఖల జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులను సన్మానించేందుకు జాబితా సిద్ధం చేయాలని, ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాల విశిష్టతపై లబ్దిపొందిన రైతుల కుటుంబ సభ్యుల సందేశాలను సభలో రైతులకు తెలియజేయాలని అన్నారు. వ్యవసాయ రంగంలో జరిగిన సంపూర్ణ ప్రగతిని వివిధ ఉచిత పథకాల ద్వారా ఒక్కొక్క రైతుకు కలిగిన లబ్దిని వివరించే విధంగా చర్యలు తీసుకోవాలని చెపానపరు. క్లస్టర్‌లో రైతులకు వ్యవసాయశాఖ ద్వారా వచ్చిన నిధుల గురించి వివరించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

